# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 01 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 33 పేజీలు 08 వెల : 6/-




## ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా

# బతుకమ్మ వేడుకలు


**బతుకమ్మ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈ ఏడాది బతుకమ్మ సంబరాలను ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా అపూర్వ రీతిలో నిర్వహించనున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ నెల 21న వరంగల్ వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ సంబరాలను ఆరంభించి, 30వ తేదీ వరకు రాష్ట్రం నలుమూలలా అన్ని వర్గాల మహిళలు ఉత్సాహంగా పాల్గొనేలా పర్యాటక, సాంస్కృతిక శాఖలు కార్యాచరణ రూపొందించాయని చెప్పారు. 28న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో 10 వేల మందికి పైగా మహిళలు గిన్నిస్ రికార్డు లక్ష్యంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. సోమవారం సచివాలయంలో జూపల్లి మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి బతుకమ్మ సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూపల్లి విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన 'రియో కార్నివాల్' తరహాలో రాష్ట్రంలో బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. 22 నుంచి 24 వరకు ప్రతి రోజూ 3-4 జిల్లాల్లో ముఖ్య ఆలయాలు, పర్యాటక, సాంస్కృతిక ప్రదేశాల్లో బతుకమ్మ వేడుకలు ఏర్పాటు చేస్తామన్నారు. 25 నుంచి 4 రోజుల పాటు మాదాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ ఇతివృత్తంలో కళా శిబిరం,పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సంఘాల ఆధ్వర్యంలో సరస్ బజార్ నిర్వహిస్తామన్నారు. 27న హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ కార్నివాల్ జరుగుతుందని తెలిపారు. 28న బతుకమ్మ సైకిల్ పరేడ్ రైడ్, 29న మహిళల బైకర్ రైడ్, 30న వింటేజ్ కార్ల ర్యాలీ ఏర్పాటు చేస్తామన్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- ఎంపీలు ఆత్మప్రభోదానుసారం ఎన్నికల్లో ఓటు వేయాలి
- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- 53 ఏండ్లు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశా : జస్టిస్ సుదర్శన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి విజయం కోసం పార్లమెంటు సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. దేశంలో రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీ ప్రయత్నిస్తోందనీ, ఇండియా కూటమి దానికి భిన్నంగా రిజర్వేషన్ల పెంపు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్నదని తెలిపారు. ఈ విధానాల ప్రాతిపదికగానే ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు తదితరులు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు నేల నుంచి నీలం సంజీవరెడ్డి, పి.వి నరసింహారావు, జైపాల్‌రెడ్డి, వెంకయ్య నాయుడు వివిధ దశలు, సందర్భాల్లో క్రియాశీల పాత్ర పోషించారని సీఎం చెప్పారు. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ఉనికి ప్రశ్నార్థకమైందన్నారు. దేశంలో అత్యధిక జనాభా మాట్లాడే రెండో భాషగా తెలుగు ఉందనీ, జాతీయ రాజకీయాల్లో కూడా తెలుగువారికి అంతటి గుర్తింపు ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు వ్యక్తిని ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బలపరిచి, జాతీయ స్థాయిలో తెలుగుజాతి గౌరవం పెరిగేలా చూడాలని తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కే చంద్రశేఖర్‌రావు, పవన్‌కళ్యాణ్‌లను కోరారు. తెలుగు రాష్ట్రాల నుంచి 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓటు వేయాలని కోరారు. ఉప రాష్ట్రపతిగా ధన్‌కడ్ రాజీనామా తర్వాత దేశ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. 18 ఏండ్లకు వయోజన ఓటు హక్కుతో రాజీవ్‌గాంధీ ప్రజాస్వామ్యంలో అందరినీ భాగస్వామ్యం చేశారనీ, కానీ ఇప్పుడు ఓట్ల చోరీతో నెగ్గాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 53 ఏండ్లుగా రాజ్యాంగానికి లోబడి వివిధ హోదాల్లో పనిచేశారని వివరించారు. ప్రజస్వామ్య, రాజ్యాంగ హక్కులకు భంగం వాటిల్లుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అంబేద్కర్ విధానాలపై సంపూర్ణ విశ్వాసం కలిగిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పెద్దల సభను నడిపిస్తే అది తెలుగువారికి గొప్ప గౌరవంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సమయంలో తన వంతు కర్తవ్యంగా గళమెత్తుతున్నానని తెలిపారు. 53 ఏండ్లుగా నిబద్ధతతో రాజ్యాంగ స్ఫూర్తితో పని చేశాననీ, తాను ఏ రాజకీయ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి పోటీపడుతున్నాననీ, తనకు ఓటు వేయాలని వ్యక్తిగతంగా పార్లమెంటు సభ్యులందర్నీ కోరతానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాసిన లేఖను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్కమార్క, ఎంపీ మల్లురవి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌లు విడుదల చేశారు.

# మెడికల్ కోర్సులో స్థానికత తప్పనిసరి




- తెలంగాణ ప్రభుత్వ జీవో 33ని సమర్థించిన సుప్రీంకోర్టు
- 9,10,11, 12 తరగతులు తెలంగాణలో చదవాల్సిందేనని తీర్పు
- గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసిన సీజేఐ ధర్మాసనం
- సివిల్ సర్వీస్, పారామిలటరీ, డిప్యూటేషన్‌పై వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు మాత్రం మినహాయింపు

న్యూఢిల్లీ : తెలంగాణలో మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, డెంటల్ కోర్సులలో ప్రవేశాలకు నాలుగేండ్లు స్థానికత తప్పనిసరి అని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. తెలంగాణలో మెడికల్ సీట్లు పొందాలంటే 9, 10, 11, 12 తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందే అని తేల్చి చెప్పింది. ఈ నాలుగేండ్లు తెలంగాణలో చదివిన వాళ్లే మెడికల్ కోర్సు ప్రవేశాలకు స్థానికులుగా అర్హులని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. అందులో భాగంగా స్థానికత అంశంపై గతేడాది రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 33ని సమర్థించింది. అలాగే తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెడుతున్నట్టు స్పష్టం చేసింది. మెడికల్ కోర్సు అడ్మిషన్లకు స్థానికతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 33పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయంలు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్ఎల్పీ) దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై గత నెల 5న జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని జస్టిస్ కె వినోద్ చంద్రన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు సుమారు రెండు గంటల సుదీర్ఘ వాదనలు జరిగాయి. అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. సోమవారం ఈ పిటిషన్లపై 32 పేజీలతో కూడిన తీర్పును సీజేఐ ధర్మాసనం వెలువరించింది. హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ, 2017లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ నిబంధనలను, అలాగే 2024లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. అయితే గతేడాది స్థానికత అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించి సీట్లు పొందిన విద్యార్థులకు ఈ తీర్పు వర్తించదని కోర్టు స్పష్టం చేసింది. ధర్మాసనం ముందు ఉన్న అన్ని పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నట్టు వెల్లడించింది.



## హరీశ్, సంతోశ్ వల్లే

# కేసీఆర్‌కు అవినీతి మరక

**మా నాన్న ప్రజల కోసం పని చేస్తే.. వాళ్లిద్దరూ ఆస్తుల కోసం పని చేశారు**

**ఇంత జరిగాక పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?**

**సీబీఐ విచారణలో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకొస్తారు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎంపీ జోగినేపల్లి సంతోశ్‌కుమార్ వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. వారితోపాటు మెగా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉందని ఆమె తెలిపారు. మా నాన్న ప్రజల కోసం పని చేస్తే, వాళ్లందరూ ఆస్తులను పెంచుకునేందుకు పని చేశారని ఘాటుగా వ్యాఖ్యానించారు. సీబీఐ విచారణలో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. తన అమెరికా పర్యటనను ముగించుకుని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత సాయంత్రం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ% కేసీఆర్‌కు అవినీతి మరక ఎలా అంటిందనే విషయమై ఇప్పటికైనా ఆలోచించాలని బీఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు. హరీశ్‌రావు, సంతోశ్‌కుమార్, మెగా కృష్ణారెడ్డి వల్లే ఈ దుస్థితి దాపురించిందని వాపోయారు. ఫలితంగా సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి తలెత్తిందని అన్నారు. తనపైన హరీశ్, సంతోశ్ ఎన్నో కుట్రలు చేశారనీ, వాటన్నింటినీ ఇప్పటిదాకా భరిస్తూ వచ్చానని చెప్పారు. ఇప్పుడేమో అవినీతి ఆనకొండలు కేసీఆర్‌ను బదనాం చేసేందుకు కంకణం కట్టుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
02-09-2025
2

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉ ద్యోగుల నూతన కమిటీ ఎన్నిక...




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి జిల్లాలోని బంజారా ఉద్యోగులు అందరు కలిసి బంజారా సేవా సంఘం ఉ ద్యోగుల నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ఆధ్వర్యంలో నాయకులు సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా మోతిరాం నాయక్, ప్రధాన కార్య దర్శిగా శాంబ్యా నాయక్ , జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర నాయకులు జిల్లా నాయ కులు, సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.అనంతరం అధ్యక్షు లుగా ఎన్నికైన మోతీరామ్ నాయక్ మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భవి ష్యత్తులో బంజారాలకు రావలసిన రిజర్వేషన్లకు గాని ఇతర సమస్యల పట్ల గాని ముందుండి పోరాడుతానని అన్నారు,బంజారా సోదరులందరూ ఐక్యమృతంతో కలిసి మెలిసి ఉండి ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం ఎప్పుడు ఏ పిలుపునిచ్చిన ఎక్కడికి రావాలని పిలిచిన ఏక ధాటిగా పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు.అందరు ఏకంగా ఉండి సమస్యల పట్ల పోరాడి నప్పుడే తమకు న్యాయం జరుగుతుందనిఅన్నారు.ఇప్పటికే బంజారా లు చాలా వెనుకబడి ఉన్నామని మంత్రివర్గంలో కూడా ఎస్టీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకర మన్నారు. ఇప్పటికైనా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్టీలకు మంత్రి పదవిని ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ మోహన్ నాయక్, జిల్లాలోని బంజారా ఉద్యోగాలు, పాల్గొన్నారు.

## అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రీకారం

### ప్రజలలోకి బిఆర్ఎస్ అభివృద్ధి, కాంగ్రెస్ వైఫల్యాలు
### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అప్పుడే మంచిగా ఉండే, మా గ్రామం నుంచి పోరాటం అంటూ బీఆర్ఎస్ పార్టీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమంతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ బాల్క సుమన్ తెలి పారు. ఈ కార్యక్రమాలు భాగంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల నుండి సమస్యలను, అభిప్రాయాలను, ఫిర్యాదులను సేకరించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్వయంగా మొదటి ఫిర్యాదును



నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికై స్థానిక సంస్థల ఎన్నికల వేళ, గ్రామాల నుంచే మరల పోరాటం ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఏళ్ల తరబడి సంపాదించుకున్న అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవం ఇవన్నీ తిరిగి పొందాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటి నుంచి, ప్రతి గ్రామం నుంచి ముందుకు వచ్చే గొంతుల సమావేశం ఇది అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంతో అప్పుడే మంచిగా ఉండే అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం ప్రాజెక్టు, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, 24 గంటల కరెంటు, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, ఆసరా పెన్షన్ వంటి నాటి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 6 గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని వివరించడంతోపాటు ఎన్నికల సమయంలో వారు ఇచ్చి మరచిన హామీలను సైతం ఉచితంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్,ఓ రాజశేఖర్, మందమర్రి, రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి స్కూళ్లను దేవాలయంగా భావించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ప్రభుత్వ స్కూళ్లను ప్రతి ఒక్కరు దేవా లయంగా భావించాలని ,టిపియూఎస్ జిల్లా అధ్యక్షులు రాఘవరెడ్డి చెప్పారు. సోమవారం గల ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు.పాఠశాల ఆస్తులను కాపాడడంతో పాటు ప్రతి ఒక్కరికీ విద్యా విజ్ఞానం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

## గోదావరి జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేసిన గాదరి కిషోర్

### బడే బాయ్...చోటే బాయ్...ల రహస్య ఒప్పందాలు
### ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారు
### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తెలంగాణ కొరకు పోరాటం చేసి, రైతుల కొరకు పాటుబడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రహస్య ఒప్పందాలతో కుట్ర పన్ని కాళేశ్వరం ప్రాజెక్టు కేసుని సిబిఐకి అప్పజెప్పిన బడే బాయ్ చోటే బాయ్ పార్టీలకు ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై బిజెపి కాంగ్రెస్ పార్టీలు పన్నిన కుట్ర కుట్రపూరితమైన రహస్య ఒప్పందాలకు వ్యతిరేకంగా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తా రోకో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. ఒకానొక సమయంలో సిబిఐ మొత్తం బిజెపి అనుకూలమైనదని రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రియాంక గాంధీ మాట్లాడినారని, అటువంటి బిజెపి డైరెక్షన్లో కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు కేసుని సీబీఐకి అప్పజెప్పడం అనేది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి చేసిన కుట్రలోని భాగమేనని అన్నారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు దొంగ కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో నన్ను జైలుకు పంపించిన కెసిఆర్ ని కూడా జైలుకు పంపియాలని కుట్రపూరితమైన రాజకీయ కక్షలో భాగమే అతనిది అని అన్నారు. ప్రజలు గమనించాల్సిన విషయమేమంటే. రైతుల కోసం పని చేసిన కేసీఆర్ పట్ల తెలంగాణ ద్రోహి, తెలంగాణ ఉద్యమకారులతో కలిసిలేని ,సమైక్యాంధ్ర వాళ్ళ పక్కన చేరి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రజల కొరకు చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర



నాయకులు గుజ్జ యుగంధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ ,, శోభన్ , బాబుతిరుమలగిరి మండలం అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి,జాజిరెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సోమేష్ గౌడ్, నాగారం మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మద్దిరాల మండల అధ్యక్షులు ఎస్.కె రజాక్, వివిధ గ్రామాల నుండి వచ్చిన బిఆర్ ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని పరామర్శించిన

### - మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి( పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తన నివాసంలో మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారిని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా గాదరి కిశోర్ కుమార్ గారు పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జా యుగేంద్రావు, తిరుమలగిరి మండల అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, నాగారం మండల అధ్యక్షులు ఉప్పలయ్య, మద్దిరాల మండల అధ్యక్షులు ఎస్కే రజాక్, గుండగాని రాములు గౌడ్, టిఆర్ఎస్వి నాయకులు శోభన్, కవి గాయకుడు మద్దెల సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో ప్రభుత్వం వైఫల్యం

### 1బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతుల నిరీక్షణ..
### -మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్ట్లోరి హనుమంతు రెడ్డి,

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

యూరియా కోసం రైతులు రోజుల తరబడి క్యూలో నిలుచున్న ఒక్క బస్తా కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని, రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భిక్కనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొట్లూరి హనుమంత్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దమల్లారెడ్డి లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి, జంగంపల్లి గ్రామాలలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. యూరియా కోసం కుటుంబ సభ్యులందరూ క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసుల సమక్షంలో రైతులకు యూరియా పంపిణీ చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. ఇటీవల భారీ వర్షాలకు ఓవైపు పంట నష్టం, మరోవైపు యూరియా కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని అన్నారు. పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతు పక్షపాతి అని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ చెల్లించడంలో విఫలమైందని అన్నారు. రైతులు గత పదేళ్లలో ఏనాడు ఇబ్బందులు ఎదుర్కోలేదని గుర్తుచేశారు. ఇటీవల అకాల వర్షానికి ఇల్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలి, అలాగే అకాల వర్షానికి పంట నష్టం



తక్షణమే అందజేయాలని ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు మందలింగం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయి గౌడ్, ఈర స్వామి, వడ్ల బ్రహ్మచారి, వడ్ల శ్రీనివాస్, బండి రవీందర్ గౌడ్, ఎర్రోళ్ల స్వామి, ఎండి ,స్మైల్, మంగలి లక్ష్మణ్, పెద్దోళ్ల వెంకట్, పెద్దోళ్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ భాషా పక్షోత్సవ దినోత్సవ వేడుకలు

### వేడుకలను ప్రారంభించిన కేంద్రీయ విద్యాలయ
### ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్
### సెప్టెంబర్ 1నుండి 15 వరకు భాషా దినోత్సవాలు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో సెప్టెంబర్ 14 న జరిగే హిందీ భాషా దినోత్సం సందర్భంగా నేటి నుంచి హిందీ భాషా పక్షోత్సవ దినోత్సవ వేడుకలు ప్రారంభం కానున్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ అన్నారు.సోమవారం పాఠశాల లో ఏర్పాటు చేసిన హిందీ సాహిత్య ప్రముఖుల వారు చేసిన హిందీ భాషా అభివృద్ధి కి చేసిన సేవలను ప్రిన్సిపాల్ కొనియాడారు.నేటి నుంచి కేంద్రీయ విద్యాలయంలో హిందీ రచనలు, హిందిలో నినాదాలు చేయడం, సామూహిక దేశభక్తి పాటలు, వక్తృత్వ వ్యాస రచనలు, చిత్ర కథా రచనలు, వ్యాస రచన హిందీ భాషా ప్రాముఖ్యత, కథలు చెప్పడం వంటివి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 12 వ తేదీన పాఠశాల లో హిందీ దివాస్ మరియు పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు భారతీయ హిందీ భాషా పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, హిందీ భాషా ఔన్నత్యాన్ని చాటాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సినియర్ హిందీ ఉపాధ్యాయురాలు రీతా చౌహాన్,ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలి



### పాత పెన్షన్ విధానమే శాశ్వత పరిష్కారం
### లేని పక్షంలో ఉద్యమం ఉధృతం
### టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి
### టిజిఈజేఏసి ఆద్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, కలెక్టర్ కి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని టీజీఈజెఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి లు డిమాండ్ చేశారు. రాష్ట్ర టీజీఈజేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా టీజిఈజెఏసి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జిల్లాలోని 18 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు నాయకులు,సభ్యులు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద మానవహారం చేసి, ర్యాలీగా బయలుదేరి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, సీపీఎస్ వలన వారి కుటుంబాలు నేడు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సీపీఎస్ రద్దు కొరకు ఓపీఎస్ పునరుద్దీరణ కొరకు వివిధ రకాలుగా టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రభుత్వంలో భాగమైన ప్రభుత్వ ఉద్యోగులనే ఇంత చిన్నచూపు చూసినట్లయితే, ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా విజయవంతం అవుతాయని, ఇటువంటి వివక్ష ఇంకెన్నాళ్లు కొనసాగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వివిధ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని, జీవన భద్రతకు హాని కలిగిస్తోందని తెలిపారు. వృద్ధాప్యంలో కనీస భరోసా కలిగించే పాత పెన్షన్ విధానమే శాశ్వత పరిష్కారం అని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనేక సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు ధరణికోట వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి సూరినేని గంగాధర్, ఎస్టియుటిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోకల వెంకటేశ్వర్లు, శంకర్ గౌడ్, టిఆర్ఇఎస్ఎ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్య కృష్ణ, పిఆర్టియు టిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండ శాంకరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాస రవి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆసంపల్లి రమేష్, మోతే జయకృష్ణ, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా కార్యదర్శి సునీత, ఎంపీఈఓఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి బాపురావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రపాణి, గుర్రాల రాజ వేణు, టీఎస్జెఎఫ్డిఏ కాళేశ్వరం థర్డ్ జోన్ అధ్యక్షుడు అబ్దుల్ ఆజాద్, తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు కే రాజ్యలక్ష్మి, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుమిత్, గోవర్ధన్, అన్ని యూనియన్ల రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-09-2025)MADK_times of varha main (13-2).qxd 9/2/2025 9:57 AM Page 3



# నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..



**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:**

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాం సాగర్ప్రాజెక్టును సోమవారం నాడు పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు. నిజాంసాగర్ప్రాజెక్టులోకిపోచారం, ఘన పూర్ ల నుండి భారీగా వరద నీరు రావడంతో నిజాంసాగర్ నుండి గేట్లు ఎత్తి నీరు మంజీరా నదిలోకి వదలడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు వద్దకు చేరుకుని ప్రాజెక్టును, గేట్లను, కాలువలను స్థానిక బాన్సువాడ నియోజ కవర ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించిన పోచారం.ఈ సందర్భంగా ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు వచ్చిన నేపథ్యంలో ప్రాజెక్టు ఇంజనీర్లతో ప్రాజెక్టు సంబం ధించిన రక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పటిష్టంగా ఉందని ఎటువంటి ఇబ్బంది లేదని ఇంజనీర్లు తెలిపారు. దానితో పోచారం సంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడు దయ వలన ఈ సంవత్సరం సైతం నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నిండినది, వానాకాలం, యసంగి పంటలకు ఇబ్బంది లేకుండాసాగు నీరు అందించవచ్చు.రైతులు సాగునీటిని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రపంచంలోనే మొట్టమొదటి భారీ నీటి పారుదల ప్రాజెక్టు నిజాంసాగర్ ప్రాజెక్టు.భారీ వర్షాలు, వరదలు వచ్చిన ప్రాజెక్టు పటిష్టంగా, సురక్షితంగా ఉందని తెలిపారు.రాబోయే రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మంజీరా నది లోకి పెద్ద ఎత్తున నీటిని విడుదల చేసే క్రమంలో మంజీరా నదిపరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## పంటలను పరిశీలించిన ఏ.ఈఓ



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూర్ మండలం అంతంపల్లిలో భారీ వర్షాలకు నీటి మునిగిన పంటలను జంగంపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి లిఖిత్ రెడ్డి సోమవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు సాగుచేసిన వరి పంట భారీ వర్షాలకు నీట మునిగాయి. వాటిని ఆయన పరిశీలించి అంచనా వేశారు.గ్రామంలో వరదల వల్ల జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసి ఉన్నత అధికారులకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశానుసారం కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టాలని మన ప్రియతమ నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయిని కాలేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర పన్నుతున్నాడని,బిజెపి కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని అన్నారు.సిబిఐకి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే.ఇట్టి సందర్భంగా రేపు అనగా తేదీ 02-09-2025 మంగళవారం రోజున ఉదయం 10-00 గంటలకు బిక్కనూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చౌరస్త దగ్గర ధర్నాకార్యక్రమం కలదు.కావున పెద్దమల్లారెడ్డి గ్రామ నాయకులు మరియు యూత్ నాయకులు మరియు రైతు నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని నా యొక్క మనవి

## వర్షపు నీటిలో శ్రీ చైతన్య పాఠశాల

### ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

### ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ

### రంజిత్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు






**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు చేరి, బురదగా మారి, పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ, శ్రీ చైతన్య పాఠశాలల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడల్లా పాఠశాల ప్రాంగణం అంతా వర్షపు నీటితో నిండుకుండలాగా మారి, నీరు నిలువ ఉండటంతో దోమలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈవిషయమై పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అదేవిధంగా పాఠశాలలోని కొన్ని తరగతి గదులలో పిల్లలకు సరైన వెలుతురు లేకుండా పాటలు బోధిస్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాలుగా శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని ఆరోపించారు. పాఠశాల సమస్యలు వివరించేందుకు పాఠశాల ఏజిఎం అరవింద్ రెడ్డికి ఫోన్ ద్వారా సంప్రదించినప్పటికీ ఆయన ఫోన్ లిఫ్ట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న ఈ కార్పొరేట్ పాఠశాల వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల వారి తల్లిదండ్రులు కోరుతున్నారన్నారు. మరోసారి పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

## బాన్సువాడ డివిజన్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది...

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సబ్ కలెక్టర్ కిరణ్మయి..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

సెప్టెంబర్ 2వ తేదీ నుండి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని కావున డివిజన్ లోని అధికారు లంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని బాన్సు వాడ సబ్ కలెక్టర్ డా: కిరణ్మయి కొప్పి శెట్టి, ఐ.ఎ.ఎస్. అధికారులను ఆదే శించారు. ఇప్పటికే బాన్సువాడ డివిజన్ లోఅధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండ డివిజన్ స్థాయి వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు,ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి డివిజన్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అదే విధంగా గ్రామాలు, మండలాలు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను డివిజన్ / జిల్లా స్థాయిలో తెలియజేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. చేపల వేటకు వెళ్ళేవారు, పశువుల, గొర్రెల కాపరులు, నీటి పరివాహక ప్రాంతలలో అధికారుల సూచనల మేరకుతగుజాగ్రత్తలుతీసుకోవాల్సిందిగా సూచిండమైనది.

# అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో అర్హులకు లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగిందని మండల తహసిల్దార్ సతీష్ కుమార్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, కాంగ్రెస్ నాయకుడు పిన్నింటి రఘునాథ్ లు తెలిపారు. సోమవారం వారు మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నెల క్రితం లక్కీ డ్రా పద్ధతిలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగిందని, అత్యంత త్వరలోనే ఇండ్లు లభించిన వారికి ప్రొసిడింగ్ పత్రాలు, తాళాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. 285 ఇండ్లు నిర్మించగా లాటరీ పద్ధతిలో 235 మందికి ఇండ్లను కేటాయించడం జరిగిందని మిగిలిన 50 ఇండ్లను సైతం అర్హులైన నిరుపేదలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వీటి పైన అభ్యంతరాలు ఉంటే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో గల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని పక్షంలో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులకు ఇల్లు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీర్కూర్ లో అంగన్వాడి టీచర్ మృతి..

### క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స పొందుతూ...



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలోని పోచారం కాలనీలో నాలుగవ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో టీచర్ విధులు నిర్వహిస్తున్నాం జహీరా భాను. సోమవారం మృతి చెందారు. మూడు నెలలుగా క్యాన్సర్ తో బాధపడుతున్న జహీరా భాను, హైదరాబాద్లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు, జహీరా భాను మృతి పట్ల బాన్స్వాడ ఐసి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తోపాటు, సిఐటియు నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. జహీరా భాను విధుల పట్ల ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకుండా, పిల్లలకు, గర్భిణీ స్త్రీల పట్ల ఎలాంటి చూపకుండా, విధులు నిర్వహించేవారు. అకాల మృతి పట్ల బీర్కూర్ అంగన్వాడి టీచర్లు, ఆయాలు. జహీర భాను మృతి పట్ల ఉమ్మడి బీర్కూరు మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు ఆయలు, సిఐటి నాయకులు ఆమె భౌతిక కాయనికి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఇంటింటికి తిరిగి వృద్ధులకు, వికలాంగులకు పించన్లు పంపిణీ చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్నవారికి పెన్షన్ల పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలని భిక్కనూరు ఏఎంసి మాజీ చైర్మన్ పట్లూరి హనుమంత్ రెడ్డి, అన్నారు. సోమవారం బిక్కనూరు తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,కి టిఆర్ఎస్,నాయకులు వినతిపత్రం ఇచ్చారు. గతంలో వేలిముద్రలు రాణి వృద్ధులకు పంచాయతీ సెక్రెటరీ వేలిముద్ర ద్వారా పెన్షన్లు పంపిణీ చేసే వారని, ప్రస్తుతం ఆ అవకాశం లేకపోవడంతో నడవలేని, వారు అనారోగ్యంతో ఉన్న పెన్షన్ దారులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పోస్ట్ ఆఫీస్ కు రాలేని వారికి ,ఇంటికి వెళ్లి పెన్షన్ చెల్లించాలనిఅధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారాస నాయకులు మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, రాజలింగం, రైతుబంధు కన్వీనర్ మందా లింగం, భారాస యూత్ అధ్యక్షుడు ఈర స్వామి, మాజీ ఉపసర్పంచ్ బ్రహ్మచారి, బారాస మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వడ్ల శీను, బండి రవి,ధనరాజ్, జంగ్రు రమేష్, సిద్ధరాములు, ఎల్లం, ఎర్వ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటితరంగా కార్మికులందరూ ఈ శ్రమ్ కార్డు కలిగి ఉండాలి :

### సహాయ కార్మిక శాఖ అధికారి మహమ్మద్ ఇబ్రహీం జుబేర్ పిలుపు....




**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

కామారెడ్డిజిల్లా కార్మిక శాఖ పిలుపుమేరకు సోమవారం బాన్సువాడ పట్టణంలో ఈ శ్రమ్ కార్డుపై అవగాహన సదస్సు బాన్సువాడ కార్మిక సహాయ అధికారి మహమ్మద్ ఇబ్రహీం జుబేర్ అసంఘటిత రంగ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరూ మరియు భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ కార్డు తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ శ్రమ కార్డు ఉన్న కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల రూపాయలు పరిహారం అందుతుందని కాబట్టి ఈ శ్రమ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ శ్రమ్ కార్డుతో పాటు లేబర్ కార్డు సైతం చేసుకోవాలని కార్మికులకు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ షేక్ దావూద్, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు, శివాజీ, ఏ. రాజు, నాగు రావు, పుట్టి సాయిలు, గంపల సాయిలు, కొత్త సాయిలు,, రాపర్తి సాయిలు, అంజయ్య, మారుతి, గంగామణి, తదితరులు, పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోట లక్ష్మణ్ రావుకు నివాళులు



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

నాగులవంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కుడుతోట లక్ష్మణరావు (43)బౌ ద్ధిక కాయానికి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ ,సిపిఎం, టిఆర్ఎస్, బిజెపి నాయకులు ఉ న్నారు. లక్ష్మణరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
02-09-2025
4

# బహిరంగ ప్రదేశాలలో మద్యపానంపై నిషేధం కొనసాగింపు

# అనుమతి లేని డ్రోన్ డిజె సౌండ్స్ పై సైతం నిషేధాజ్ఞలు

**కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. మద్యం సేవించి వీధుల్లో, రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడం తోపాటు ప్రజల భద్రత,రక్షణ కోసం నిషేధాజ్ఞలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు సెప్టెంబర్ 01,2025 నుండి అక్టోబర్ 01,2025 వరకు కొనసాగుతాయన్నారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం సైతం ఉ ందని తెలిపారు.నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)223,హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలను సైతం పొడగింపు ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు.చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్లు వినియోగిస్తున్నారని, అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే, సంబంధిత డివిజన్ ఏసిపి ల నుండి అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో నిబంధనలు ఉ న్నాయన్నారు. ఈ నిషేధాజ్ఞలు సైతం సెప్టెంబర్ 01,2025 నుండి అక్టోబర్ 01,2025 వరకు కొనసాగుతాయన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం సైతం ఉందని తెలిపారు.నిషేధాజ్ఞలు ఉ ల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 223,హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ల పరిధిలో రామగుండం పోలీస్ కమిష నరేట్ 7(1),2016 యాక్ట్, 22(1)(ఏ) నుండి (ఎఫ్), 22(2)(ఏ)(బి), 22(3) సిటి పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫసలీ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం సెప్టెంబర్ 01, 2025 ఉదయం 6 గంటల నుండి అక్టోబర్ 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ సెక్షన్లో ప్రకారం రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదని తెలిపారు. అటువంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. బంద్ ల పేరిట వివిధ కారణాలు చూపుతూ, బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రత పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

## వరద బాధిత ప్రాంతాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడలో ఈ మధ్యకాలంలో కురిసినటువంటి భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన వర్ని మండలం కూనీపూర్,కూనీపూర్ క్యాంప్,రాజిపేట్,శ్రీనగర్,నెహ్రు నగర్, మండల్, సంగోజిపేట్, నసురుల్లాబాద్ మండలాలలో, వాగులు- చెక్ డ్యాంల పరిస్థితిని పరిశీలించి, వరద బాధితుల కష్టాలను ఆరా తీసి, అవసరమైన వసతులను కల్పించాలని ఉ న్నతాధికారులను సంప్రదించిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## బాన్సువాడలో అమ్మ ఒడి మహోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి ఆవరణలో సోమవారం నాడు గర్భిణీ స్త్రీలకు పరిశీలన చేసి అమ్మఒడి మహోత్సవం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు ఫస్ట్ చెక్ అప్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట్ పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఇమ్రాన్, సూపర్వైజర్ పాప, ఎంఎల్ హెచ్పి హిమబిందు, ఆరోగ్య కార్యకర్త లు యశోద, సమాధానం, జ్యోతి, తదితరులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన సోమేశ్వర్ యువకులు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శనివారం రాత్రి బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అధ్వర్యంలో సోమేశ్వర్ గ్రామానికి చెందిన యువకులు సుమరుగ 40 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ పరిపాలన నచ్చక ,బిఆర్ఎస్‌లో చేరారు. యువకులు మాట్లాడుతు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణా ధివాల తీసిందన్నారు.ఈ కార్యక్రమములో రైతు బంధు సమన్వయ సమితి అద్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి, సోమేశ్వర్ మాజి సర్పంచ్ నాయిని పద్మ మొగులయ్య,గులేపల్లి మొగులయ్య,బొప్పని మొగులయ్య, నాయిని అనిల్, బొప్పని లక్ష్మణ్, బొప్పని హనుమాండ్లు,బోడ రాంచందర్, మోచి గణేష్, రమేష్ యాదవ్, గాండ్ల కృష్ణ, శివ సూరి, సమీర్, రజాక్,ఆరిఫ్, తధితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 5వ వార్డు సాయి కుంట కాలనీవాసులు తమ కాలనీలో కోతుల బెడద అధికంగా ఉందని, పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన మండ రాయమల్లు, మండ శ్రీనివాస్ లు తాము నివసిస్తున్న ఇంటికి సంబంధించి అసెస్మెంట్ రికార్డులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కామెర లక్ష్మి తాను గతంలో సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా 50 శాతంతో ధ్రువపత్రం మంజూరు చేసినందున దివ్యాంగ పింఛన్ రాలేదని, పింఛన్ రిజెక్ట్ అయిన వివరాలను తొలగించి భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన పుప్పాల సంతోష్ గతంలో తన నాయనమ్మ పట్టాదారుల నుండి సాదా బైనమా ద్వారా భూమి కొనుగోలు చేసిందని, ఇట్టి భూమికి సంబంధించి తమకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామానికి చెందిన పిట్టల సునంద తాను వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ జీవిస్తున్నానని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తన పేరు ఉందని, కానీ తాను ఏ విధమైన లబ్ధి పొందలేదని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం గ్రౌండ్ బస్తీకి చెందిన కుక్కల అనసూయ తాను తన తల్లితో కలిసి ఉంటున్నానని, ప్రభుత్వ పథకాలలో కంప్యూటర్, కుట్టు మిషన్ ఇతర రంగాలలో శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం సుద్దాల గ్రామానికి చెందిన రామగిరి కిష్టయ్య ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు వచ్చిందని, కానీ ఇల్లు మంజూరు కాలేదని, అనాధ అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం శ్రీపతి నగర్ కు చెందిన సముద్రాల సుజాత దివ్యాంగురాలిని తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన దగ్గుల వేణు తమ భూమిని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేసేందుకు రైల్వే ట్రాక్ నిర్మాణం కొరకు తీసుకోవడం జరిగిందని, ఈ సందర్భంలో ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, జీవన ఆధారమైన భూమిని కోల్పోయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దళిత సంఘాల ప్రతినిధులు బొజ్జ శరత్, నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ లు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఆత్మ గౌరవాన్ని కాపాడడం కొరకు ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ షట్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వర్ని ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్‌ని సోమవారం హైదరాబాద్లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన వర్ని మండల ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా.వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## శ్రీ సాయిగణపతి మండపం వద్ద అన్నప్రసాద వితరణ మహోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీ మొదటి రోడ్లో కొలువు దేరిన శ్రీ సాయి గణేష్ మండలి వద్ద సోమవారం నాడు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. నైవేద్యాన్ని నివేదన చేసి మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సుగొండ, శ్రీ సాయి గణేష్ మండలి కమిటీ అధ్యక్షుడు జగన్నాథం వంశీ తోపాటు కాలనీవాసులు మంద గొల్ల రేణుకు భాగన్న తో పాటు కాలనీవాసులు, భక్తులు, పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి విగ్నేశ్వరుని కృపకు పాత్రులయ్యారు.

## ఉద్యోగులకు జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు

**సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ -2 గోవర్ధన్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగులకు జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ - 2 గోవర్ధన్ తెలిపారు. సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎంపిఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్టు తెలిపారు. అదేవిధంగా కొత్తగా సీఎంపిఎఫ్, పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్దతిని తీసుకువచ్చామని వివరించారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎంపిఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని తెలిపారు. మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని సూచించారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ ప్రయాస్ ద్వారా సీఎంపిఎఫ్, పెన్షన్ కి సంబందించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు, చర్యలు తీసుకుంటున్న అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ ఎండి ఆసిఫ్, డివైపిఎం సందీప్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సీఎంపిఎఫ్ రీజినల్ కార్యాలయ సిబ్బంది,అన్ని గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదోన్నతి పత్రాలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.



సింగరేణి ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయంలో సోమ వారం ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్ పలువురు ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ పదోన్నతి ఆఫీస్ ఆర్డర్ కాపీలను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియా జిఎం కార్యాలయంలో పనిచేస్తూ జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ లుగా కేడర్ స్కీం ద్వారా పదోన్నతి పొందిన ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, సీనియర్ పిఓ వంశీ, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి గీతిక, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో ఇటీవల భారీ వర్షాలతో నివాస గృహాలు దెబ్బతిని నిత్యవసర వస్తువులు పాడయినటువంటి పాత అర్జున వాడ, డబుల్ బెడ్ రూమ్ కాలనీ, పోచమ్మ గల్లి, లోని 250 కుటుంబాలకు భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాను ఉద్దేశించి కామారెడ్డి బార అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ మాట్లాడుతూ భిక్కనూర్ పట్టణంలో భారతి ఫౌండేషన్ గత ఐదు సంవత్సరాలు కాలంగా పలు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన ఈ భారతి ఫౌండేషన్ ముందుంటుంది. అలాగే ఈ వర్షం బారిన పడి దెబ్బతిన్నటువంటి కుటుంబాలకు పాలు, బిస్కెట్, ప్యాకెట్లు, పంచదార, ఇవ్వడం కాక ఈరోజు కూడా సుమారు 250 కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం అనేది చాలా అభినందనీయమని తెలిపారు. అలాగే ప్రముఖ న్యాయవాది రాజబాబు గౌడ్, వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ మల్లేశం, దేవి శెట్టి శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, సిద్ధారెడ్డి, శ్రీకాంత్, కళ్యాణ్, సందీప్, తేజ, విష్ణు, వేణు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 02-09-2025


# "బీసీలకు 42 శాతం ఇవ్వాలని తీర్మానం"



## రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్ అన్నారు. అసెంబ్లీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసిన సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో నుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు తినిపించుకొని టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేష్ జాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో పాదయాత్ర చేస్తూ సందర్భంలో జిత్నా ఆబాది ఉత్న ఇస్సా అని నినాదంతో ఎంత జనాభా ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని, చెప్పిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో జనగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకొని, ఆ నిర్ణయం ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి, సహచర మంత్రివర్గం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇది ఎంతో ఆనందకర విషయమని బీసీలకు న్యాయం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగులు వేస్తుందని, స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఎన్నడు లేని విధంగా చారిత్రాత్మకంగా నిర్ణయం తీసుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నరేష్ యాదవ్ అన్నారు. అదేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అందాలని చెప్పినా కార్గే మాట ప్రకారం రాహుల్ గాంధీ ఆలోచన విధానాల ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అందరు కలిసి ఏలాగైన రాష్ట్రంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని కంకణబద్ధమైన నిర్ణయంతో ముందుకు సాగుతున్నారని, కచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి తీరుతామని నరేష్ యాదవ్ అన్నారు. కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరు గ్యారెంటీ అమలు విషయాలను గాని బీసీలకు ఇస్తున్న 42% రిజర్వేషన్లు గాని ప్రజలకు వివరించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయం తీసుకోవడం అనేది ఎంతో ఆనందకర విషయం అని, దీనివల్ల బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఉన్న దానిని బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే 22 శాతానికి తగ్గించడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయాన్ని బీఆర్ఎస్, బిజెపిలో జీర్ణించుకోలేకపోతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రి వర్గానికి, అదేవిధంగా నిరంతరం బీసీ రిజర్వేషన్ పైన చర్చలు జరుపుతూ ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వర్డ్ చైర్మన్ జావిద్ అక్రమ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాజ నరేంద్ర గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జెండా గుడి చైర్మన్ ప్రమోద్, శంభో గుడి చైర్మన్ బింగి మధుసూదన్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు విక్కీ యాదవ్, నగర యూత్ కాంగ్రెస్ మాది అధ్యక్షుడు ప్రీతం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, అవిన్, శోభన్, నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించు ప్రజావాణి కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, అర్జీదారుల నుండి దరఖాస్తు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణిలో ప్రజల సమస్యలు తీర్చడం కొరకు మండలంలోని అధికారులు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని శంకర్ పల్లి గ్రామం నుండి సండ్రోన్ పల్లి గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు వరకు గల రోడ్డు వరదలకు పూర్తిగా కొట్టుకుపోయి రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ శంకర్ పల్లి గ్రామానికి చెందిన తిరుపతి దరఖాస్తు సమర్పించారన్నారు. అదేవిధంగా ఉదయం మండలంలోని పులిమడుగు గ్రామంలో బిపిఎం ద్వారా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సంబంధిత అధికారులు, పులి మడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన ఐటి హెచ్ఓడి హర ప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఐటి హెచ్ఓడి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐటి హెచ్ఓడి హరప్రసాద్ సోమవారం మొదటిసారిగా ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్ ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ, శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్),వెహికల్ ట్రాకింగ్ సిస్టం (విటిఎస్)ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్వీఎస్ఆర్కే ప్రసాద్, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, ఐటీ సీనియర్ ప్రోగ్రామ్ రవి, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఉత్తేజాన్ని నింపిన పిడిఎస్యూ శిక్షణ తరగతులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవనంలో రెండు రోజులు పాటు నిర్వహించిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు నూతన ఉత్తేజాన్ని నింపాయని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా ఆగస్టు 30,31న రెండు రోజులపాటు పొలిటికల్ తరగతులు నిర్వహించుకోగా, ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ప్రొఫెసర్లు బోధించడం జరిగిందన్నారు. ఈ తరగతులలో పలు అంశాలు బోధించారని తెలిపారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులను, ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి, విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ముగింపు సందర్భంగా భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని, ఉద్యమాలను నిర్మించుకోవాలని సూచించారన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై తీర్మానం చేయడం జరిగిందన్నారు. వాటిలో ముఖ్యంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు 8500 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించి, ధరలకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని




ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లు కలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఉపాధ్యక్షులు పి సికిందర్,రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి టి రాహుల్,జిల్లా నాయకులు కార్తీక్, గీత, శంకర్ లు పాల్గొన్నారు.

## బాల గణేష్ ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని శ్రీపతి నగర్ స్టేషన్ రోడ్డు లో గల శ్రీ శ్రీ శ్రీ బాల గణేష్ వినాయక మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల గణేష్ ని సోమవారం మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మండల తహశీల్దార్ సతీష్ కుమార్, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు లతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బిజెపి ఆధ్వర్యంలో నిరసన, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి నాయకుడు, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్ లు విమర్శించారు. సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు చేయాలన్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ నీట మునిగిన ఇండ్ల వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, అదేవిధంగా జిల్లాలో వరదలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఎద్దేవా చేశారు. వరదలతో ఎన్టీఆర్ నగర్ ప్రజలు, జిల్లాలోని రైతులు నష్టపోతే ఇప్పటివరకు ప్రభుత్వం బాధితులను ఆదుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే ఇందిర ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కల్ల మల్లరెడ్డి, కొయ్యల ఏమాజీ, దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, జోగుల శ్రీదేవి, గాజుల ముఖేష్ గౌడ్, కమలాకర్ రావు, ముత్తె సత్తయ్య, బియ్యాల సతీష్ రావు, మంత్రి సురేఖ, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రి, గోలి రాము లు పాల్గొన్నారు.

## మురుగునీటిలో బతుకుతున్న ఆదివాసీలు

### ఆదివాసీ గూడెంలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

### ఆదివాసీ గూడెం లను సందర్శించిన సిపిఎం నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడుస్తున్నా నేటికీ ఆదివాసీలు ఎన్నో ఏళ్లుగా మురుగులో బతుకుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో జిల్లాలోని కాసీపేట మండలంలోని ఆదివాసి గూడెం లైన దేవాపూర్, గట్రావుపల్లి, రేగులగూడా, జెండా గూడా, సాలేగూడా, సోనాపూర్, వెంకటాపూర్, లక్ష్మీపూర్, కుర్రె ఘాట్ తదితరగూడెం లలో పర్యటించారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, గత 15, 20 రోజుల కురుస్తున్న భారీ వర్షాల మూలంగా ఆదివాసీ గూడెంలలో ఎక్కడ చూసినా నోటి గుంటలు, బురద, పారిశుద్ధ్య లోపం, దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉందని తెలిపారు. దీంతో చాలామంది ఆదివాసీలు జ్వరాల బారిన పడి తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే గిరిజన ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల మందు పిచికారి చేయాలని, లేనిపక్షంలో ఆదివాసీలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురై, ఇబ్బందుల పాలయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం, అధికారులు జోక్యం చేసుకొని ఆదివాసీ గూడెం లలో ఆదివాసీల ప్రాణాలు కాపాడం కోసం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాయిరాల రాములు, ఆదివాసీలు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక మిత్రమండలి గణనాథుని దర్శించుకున్న మంచిర్యాల డిసిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.

వినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని యాపల్ ప్రాంతంలో శ్రీ సిద్ధి వినాయక మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని సోమవారం మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సంద ర్భంగా మండలి నిర్వా హకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న అన్నదాన కార్య క్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మండలి నిర్వాహకులు,భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (02-09-2025)MADK_times of varha main (13-2).qxd 9/2/2025 9:57 AM Page 6





# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో యోగా ప్రాతినిధ్యాలు పెంచాలి

## జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్ పాఠశాలల క్రీడా పోటీల్లో భాగంగా యోగా అంశంలోనూ ప్రాతినిధ్యాల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా విశిష్టతను ప్రాచుర్యం దిశగా నడిపిస్తూ విద్యార్థి దశ నుంచి ఈ సాధనను ప్రారంభించి నిరంతర ప్రక్రియగా ఆచరించాలన్నారు. అయితే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలలో జిల్లా స్థాయిలో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలోను అత్యధిక మెడల్స్ సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అయితే ఒలంపిక్ అసోసియేషన్ లో గుర్తింపు పొందిన సుమారు 30 క్రీడాంశాలు ఉన్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తున్నాయని గుర్తు చేశారు. ఇటీవలే యోగాసనాలను క్రీడల్లో జోడించిన విషయం శుభ పరిణామం అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం క్రీడలను ప్రోత్సహించే దిశగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలన్నారు. ఈతరం యోగా సాధకులు నిరంతర సాధన అంకితభావంతో పట్టుదలతో



కృషి చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. అంతేకాకుండా 2036 సంవత్సరంలో నిర్వహించిన ఒలంపిక్స్ లో యోగాసనాల ప్రదర్శనను చేపట్టాలని దీంతో మరింత ప్రాచుర్యం చెంది యోగాకు ఆదరణ పెరిగే అవకాశాలు ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో ప్రాతినిధ్యం వహించి మెరుగైన ప్రతిభతో మెడల్స్ సాధించిన యోగ సాధకులు రాష్ట్ర జాతీయ స్థాయిలోను జిల్లా కీర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఏ సి పి బసవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, బాల శేఖర్, గౌరవ అధ్యక్షుడు రామచందర్, నిర్వహణ కార్యదర్శి సంగీత, సాయిలు పాల్గొన్నారు.

## స్కూలు స్థలం కబ్జాను నివారించాలి

### జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాలూరు జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ స్థలం కబ్జాను నివారించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలూరు జెడ్ పి హెచ్ ఎస్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కు ఫిర్యాదు చేశామన్నారు. ముస్కె సంతోష్ అనే వ్యక్తి జెడ్పిహెచ్ఎస్ కాలూర్ స్కూలు స్థలాన్ని కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్నాడన్నారు. గతంలోనూ కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అడ్డుకొని సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన స్కూలు స్థలాన్ని కాపాడారన్నారు. ప్రస్తుతం మళ్ళీ స్కూలు స్థలం కబ్జాలకు గురవుతుందన్నారు. గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు కబ్జాదారుడికే వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. స్కూలు స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని, పాఠశాల స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు ఎగ్గడి నారాయణ, మాధస్తు ప్రవీణ్, కోర్వ దశరథ్, సిర్నం నారాయణ, పడిగల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో సిపిఎం ధర్నా ,పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిపిఎండివిజన్ సభ్యులు ఆలస్యం రవి మాట్లాడుతూగత మూడు నెలలుగా కురుస్తున్న వర్షాల వలన గ్రామంలోప్రజలు విష జ్వరాలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. 5 సంవత్సరాల క్రితం గ్రామం డెంగ్యూ వ్యాధితో ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ఎదుర్కొన్నది .ఆ పరిస్థితి తిరిగి పునరావృతం కాకముందే బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ,దోమల మందు పిచికారి చేయాలని, సైడ్ కాలువలు ,శుభ్రం చేయించాలని, వీధి లైట్లు వేయించాలని,ఉపముఖ్య మంత్రి, ఆర్థిక మంత్రి ఐన బట్టీ గోడ గడియారాలు పంచటం మీదశ్రద్ధ గ్రామ పంచాయితీల లో బ్లీచింగ్, దోమల మందు, పారిశుధ్యం మీద చూపాలన్నారు. రైతు సంఘం మండల కార్యదర్శి తోటకూరి వెంకటనర్సయ్య మాట్లాడుతూ వర్షం వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని, షరతులు లేకుండా రైతులకు యూరియా అందజేయాలని వ్యవసాయ మంత్రి రైతులు ధర్నా చేయడం లేదని ,రాజకీయం కోసం కొన్ని పార్టీలు ధర్నా చేస్తున్నాయని మాట్లాడటాన్ని తప్పుపట్టారు.టిఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు కొల్లి బాబు, మండల టిఆర్ఎస్ నాయకులు అంబటి వెంకటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 21 నెలలైనా ఫ్రీ బస్సు తప్ప మరే పథకాన్ని సక్రమంగా అమలు చేయట్లేదని ప్రజా సమస్యల మీద సిపిఎం పార్టీ తో



కలిసి పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ రెండు గ్రామ శాఖల కార్యదర్శులు రౌతు అప్పారావు, కందరబోయిన కొండలరావు,మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు, రెండు శాఖల సభ్యులు ,సానుభూతి పరులు, టిఆర్ఎస్ నాయకులు సామినేని బాబురావు ,ముప్పిడి వెంకన్న మొదలైన వారు పాల్గొని ధర్నా చేసి గ్రామ పంచాయితీ కార్యదర్శి కి సమస్యలపై మెమోరాండం ఇచ్చారు.

## రేవంత్ రెడ్డిది బీజేపీతో ఫెవికాల్ బంధం

### కాంగ్రెస్, బీజేపీల కుట్రలో భాగమే కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింత

### కాళేశ్వరాన్ని కనుమరుగు చేసి ఆంధ్రాకు నీళ్లు తరలించే ఎజెండా

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పైకి కాంగ్రెస్ భజన చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది, బీజేపీది ఎవరూ విడదీయలేని ఫెవికాల్ బంధమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ను కుప్పకూల్చి తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకుతిన్నాలని ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుల కలను సాకారం చేసే కుతంత్రంలో భాగంగానే ఏ మాత్రం తప్పు జరగని కాళేశ్వరం విచారణల పేరుతో బురదజల్లి ఇప్పుడు కేసును సీబీఐ చేతిలో పెట్టి రేవంత్ గురుదక్షిణం సమర్పించుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. కాళేశ్వరాన్ని కనుమరుగు చేసి ఆంధ్రాకు నీళ్లు తరలించే ఎజెండా కూడా ఈ కుట్రలో దాగివుందని జీవన్ రెడ్డి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నిప్పులు చెరిగారు. మోడీ, బాబు చెప్పినట్టు ఆడుతున్న రేవంత్ రెడ్డి తెలంగాణ విద్రోహిగా మారారని ఆరోపించారు. కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని పార్టీ క్యాడర్కు జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇది కేసీఆర్కు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర మాత్రమే కాదని, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఈ కుట్ర జరుగుతున్నదని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పజెప్పడం అంటే ఆ ప్రాజెక్టును పూర్తిగా మూసేయడమేనని ఆయన విస్పష్టంగా చెప్పారు. నిన్నటిదాకా సీబీఐ గురించి వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చాడని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న శక్తులు ఏవో, వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. కాళేశ్వరం కేసును కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా, మరే ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామని, బెదిరింపులు కేసులు తమ పార్టీకి కొత్త కాదని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైనా, త్యాగాలైనా చేస్తామని ఆయన ప్రకటించారు. పొద్దున లేస్తే సీబీఐ బీజేపీ చేతిలో అస్త్రంగా మారి ప్రత్యర్థులను అంతమొందిస్తోందని పదే పదే చెబుతున్న రాహుల్ గాంధీ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై నోరుమెదపాలని డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రతో కేసీఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ నిప్పుల కుంపటిలా మారుతుందని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## చంద్ర గ్రహణం సందర్భంగా ఆలయాలు మూత


టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం లోని చక్రేశ్వర శివాలయం, మారుతి మందిరాలను చంద్ర గ్రహణం సందర్భంగా మూసివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహన అధికారి రాములు తెలిపారు.ఈ నెల ఏడవ తేది చంద్ర గ్రహణం సందర్భంగా ఉదయం 11:25 నిమిషాలకు పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆలయాలు మూసి వేస్తున్నట్లు తెలిపారు. మరుసటి రోజు సోమవారం ఉదయం 5 గంటలకు యధావిధిగా ఆలయాలను తెరిచి 7గంటల నుండి భక్తులకు యధావిధిగా స్వామివారి దర్శనానికి అనుమతి కల్పించడం జరుగుతుందని కార్యనిర్వహన అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

# "లండన్‌లో వినాయక చవితి ఉత్సవాలు"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాల కనుల పండువగా సాగుతున్నాయి. అంతే కాకుండా దేశ విదేశాల్లోనూ ఈ వినాయక చవితి వేడుకలు ఘనంగా కొనసాగు తున్నాయి. ఇందులో భాగంగా ఈస్ట్ లండన్‌లో వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నరేష్ మెడిచేట్టి ఆధ్వర్యంలో సుమారు 200 మంది సభ్యులతో ఘనంగా పూజలు జరిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ.. మనం ఎక్కడ ఉన్నా మన సంప్రదాయాలను పాటించాలన్నారు. కుల మతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలన్నారు. ఇందులో భాగంగా లడ్డూ వేలంపాటలో రూ.3 లక్షల 60వేలకు సికింద్రాబాద్ వారాసిగూడకు చెందిన వేదశ్రీ బాణాల గెలుచుకున్నారు. అదేవిధంగా 5 గ్రాముల గోల్డ్ లక్కీ డ్రాలో అఖిల్ బండి



గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వీరేందర్ శర్మ (ఎక్స్ - ఎంపీ సౌతాల్), గుర్మిందర్ (యూరోప్ మహిళా ప్రెసిడెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యూకే),జాన్సన్ ఏడ్మాన్ (తమిళ్ ప్రెసిడెంట్)లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బండి అఖిల్, చరణ్, కార్తిక్, అన్విత్, వినోద్, భారతదేశంలోని నిజామాబాద్ జిల్లా



కేంద్రానికి చెందిన వారు పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మరిగమ్మ ఆలయ వార్షికోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని తట్టుకోట్ కాలనీలో గల శ్రీ మరిగమ్మ ఆలయం 28వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు.తెల్లవారు జామునుండి ఆలయంలో అమ్మవారికి అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అనంతరం గణేష్ మండపం వద్ద మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఆలయానికి తరలివచ్చిన భక్తుల కొరకు అడ్వకేట్ దత్తత్రి రావు కులకర్ణి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఇరపురం పోశెట్టి మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం మరిగమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్య అతిథులుగా విలేజ్ కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, రుద్రసత్యం,బీర్కూర్ శంకర్, గుండెడి శంకర్, సంగ్రామ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అరుంధతీయా సంఘం కార్యదర్శి ఉప్పుల రామకృష్ణ, కోశాధికారి కళ్ళ మహేందర్,అరుంధతీయా గణేష్ కమిటీ అధ్యక్షుడు పిట్టా మహేష్,కార్యదర్శి దాకి శివకుమార్,కోశాధికారి కడిగోళ్ల కుమార్, కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కాసీపేట 1 గనిలో పదోన్నతి పత్రాలు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి మందమర్రి ఏరియాలోని కాసీపేట 1 గనిలో సోమవారం గని మేనేజర్ సతీష్ పలువురు ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ పదోన్నతి ఆఫీస్ ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గనిలో పనిచేస్తూ కేడర్ స్కీం ద్వారా పదోన్నతి పొందిన ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, గని రక్షణ అధికారి నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సంక్షేమ అధికారి మీర్జా, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భక్తులు అపోహలు వీడాలి..

## ఈ నెల 6న గణేష్ నిమజ్జనం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ సార్వజనిక్ గణేష్ మండలి వినాయక నిమజ్జనం ఈ నెల 6 వ తేదీ శనివారం నిర్వహించ నున్నట్లు సార్వజనిక్ గణేష్ మండలి అధ్యక్షుడు మాసుల్ శ్రీను తెలిపారు.సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 7వ తేదీన చంద్ర గ్రహణం ఉండటంతో వినాయక నిమజ్జనాలపై సందేహాలు నెలకొన్న నేపథ్యంలో ఆయన స్పష్టత ఇచ్చారు. బోధన్ పట్టణంలోని గణేష్ గణేష్ మండపాల నిర్వహకులు ఈ విషయాన్ని గమనించా ల్సిందిగా ఆయన కోరారు.గణేష్ శోభాయాత్ర మధ్యాహ్నం 12:21నిమిషాలకు శ్రీ చక్రేశ్వర శివాలయం నుండి ప్రారంభం అవుతుందని,పట్టణంలోని గణేష్ మండపాల నిర్వహకులు తమ తమ వినాయకులను సార్వజనిక్ రథం వెనుక నడిపే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివాలయం,మారుతి మందిరం అధ్యక్షులు హరికాంత్ చారి,గుండెడి శంకర్,సార్వజనిక్ కమిటీ కోశాధికారి నంద్యాల శ్యామ్ కుమార్,ఉపాధ్యక్షులు జాకారం కిరణ్,ఐరేండ్ల రాజు,ముఖ్య సలహాదారు రుద్ర సత్యనారాయణ,బీర్కూర్ శంకర్,శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ యూత్ యువజన గణేష్ మండలి అన్నదాన కార్యక్రమం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ యూత్ యువజన గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. పట్టణంలోని హను మాన్ టెక్డి రైల్వే స్టేషన్ కాలనీలో శ్రీ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద విగ్రహ దాత పద్మజ- భూషణం



దంపతులు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ముందుగా అర్చకులు ఉదయ్ మహారాజ్ వేద మంత్రోచ్చారణల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
02-09-2025


# టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం నిరసన ప్రదర్శన

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీజీఈ జాక్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి కార్యాలయం ముందు సీపీఎస్ భూతాన్ని అంతం చేయాలని డిమాండ్ చేస్తూ నల్ల టీషర్టు, నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంప్లాయిస్ జేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులందరూ కలిసి సామూహికంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కళ్యాణ మండపం బాగ్




లింగంపల్లి హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన పాత పెన్షన్ సాధన పోరాట సభ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా పక్షాన సుమారు 400 మందికి పైగా ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు తరలి ఉద్యోగుల హక్కుల సాధన కొరకై, ఉద్యోగుల డిమాండ్ల కొరకై, సీపీఎస్ భూతాన్ని అంతం చేసే వరకు ఈ పోరాటాలను మరింత ఉధృతం చేసి, ఉద్యమించి, పాత పెన్షన్ విధానాన్ని, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు అన్నింటిని సాధించుకునేంత వరకు పోరాటాలు ఆపేది లేదని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి టీజీఈ జాక్ జిల్లా కో చైర్మన్లు ఎల్. రమణ్ రెడ్డి, సురేష్, కృష్ణారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, మోహన్,టీజీఈ జాక్ జిల్లా కార్యవర్గ సభ్యులు నేతికుంట శేఖర్, శ్రీకాంత్, వినోద్, ప్రశాంత్, బాలయ్య, అమృత్ కుమార్, చిట్టి నారాయణ రెడ్డి, నాగరాజు, పోల శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, కృష్ణమూర్తి, విజయలక్ష్మి, స్వామి, మాణిక్యం, శంతన్, వినీత, శశికాంత్ రెడ్డి, సృజన్ కుమార్, రాజశేఖర్, ప్రవీణ్ రాజ్, జ్ఞానేశ్వర్ రెడ్డి, సూర్య ప్రకాష్, మంజుల, ఇందిరా, గీతారెడ్డి, శ్రీవేణి, పద్మ, విజయలక్ష్మి, శ్రీప్రియ, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చలో కలెక్టరేట్ కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారానే తమ ఉన్నత చదువులు చదువుతున్నారన్నారు. పెండింగ్లో ఉన్న దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్, ఎస్ఎంఎచ్ హాస్టల్ బకాయిలు ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఎస్ఎంహెచ్ హాస్టల్ లో సొంత వసతి గృహాలు లేకపోవడం దాదాపు 70 ఏళ్ల క్రితం నిర్మించిన వసతి గృహాలు కూలిపోయే పరిస్థితుల్లో ఉండడం, విద్యార్థులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉండడం జరుగుతుందన్నారు. వెంటనే సొంత వసతి గృహ భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బాలుర విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం లేదని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యన భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఐఐటి, నీట్ కోచింగ్ ప్రభుత్వమే ఉచితంగా ఏర్పాటు చేయాలన్నారు. డిచ్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, హోటల్ మేనేజ్మెంట్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కబ్జావుతున్నాయని, వెంటనే ప్రతి పాఠశాల చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె అఫూర్, ఎల్. అనిల్, జిల్లా కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు నసీర్, వైష్ణవి, వినోద్, సృజన్, శ్రావణి, దివ్య, సంతోష్, నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్టంపై వివరాలు సమర్పించండి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల వాటిల్లిన నష్టాలపై సమగ్ర వివరాలతో తక్షణమే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వివిధ విభాగాల ఉ భారీ వర్షాలు, వరద సహాయం పైన సెక్రటేరియట్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావానికి గురైన జిల్లాలలో నెలకొని ఉన్న పరిస్థితి గురించి కలెక్టర్లను వాకబు చేశారు. తక్షణ సహాయక చర్యల కోసం నిధులు మంజూరు చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. విపత్తు సహాయ నిధిని కూడా ఆయా అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. వరదల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లోనూ మరో నెల రోజుల వరకు ఇదే రీతిలో భారీ



వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా, కలెక్టర్, ఎస్పీలు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షించాలని, సహాయక చర్యలు ముమ్మరంగా జరిగేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 66వ సంవత్సరం ఆవిర్భావం సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిర కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రారంభించారు. నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం కార్యక్రమం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సారథ్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరయ్యారు. ముందుగా ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనడం ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు.ఒక్కొక్కరు ముందుకు వచ్చి రక్తం దానం చేస్తే ఎన్నో ప్రాణాలు కాపాడగలమన్నారు. ఇది ఒక మనిషి జీవితం కోసం మనం చేయగల గొప్ప సేవ అని,ప్రతీ ఒక్కరినీ ఈ మహత్తర కార్యంలో భాగస్వాములవ్వాలని కోరుకుంటున్నానన్నారు. మన రక్తం ఎవరికో ఒకరి ప్రాణాన్ని నిలబెట్టగలదని, అది మనకు తెలుసని, అందుకే ఎప్పుడైనా అవకాశం ఉ



న్నప్పుడల్లా రక్తదానం చేయాలన్నారు.పోలీస్ శాఖ తరపున, సామాజిక బాధ్యతగా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటామని హామీ ఇచ్చారు.యందు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎమ్. పూర్ణచంద్రరావు, డి ఆర్ ఎస్ హెచ్, ( ఆర్ఎస్ ), పోలీస్ వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ తిరుపతి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు మోహన్ కిషోర్, అరుణ్ కుమార్, అబ్దుల్ ఫర్హాజ్, వి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తనయా, తన్వి లను ప్రశంసించిన ఏసిపి బసవ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

జిల్లా స్థాయి యోగ పోటీలలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి గోల్డ్ మెడల్స్ సాధించిన ట్విన్ సిస్టర్స్ తనయా, తన్విలను ఏసిపి జి. బసవరెడ్డి ప్రశంసించారు. జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ జిల్లా స్థాయి యోగ పోటీలలో భాగంగా తనయా నాలే ట్రెడిషనల్ ఈవెంట్ లో గోల్డ్ మెడల్, ట్విస్టింగ్ లో గోల్డ్ మెడల్, రిథమిక్ పేయిర్ లో సైతం గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా తన్వీ నాలే ఫార్వర్డ్ బెండింగ్ లో గోల్డ్ మెడల్, రిథమిక పేర్లో గోల్డ్ మెడల్, ట్రెడిషనల్ ఈవెంట్లో సిల్వర్ మెడల్ సాధించారు. ఎస్ ఎస్ ఆర్ డిస్కవరీ స్కూల్లో చదువుతున్న తనయా, తన్విలను ముగింపు కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏసిపి బసవ రెడ్డి మెడల్, ప్రశంస పత్రంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకురాలు ఉమా మంజుల, రఘువీర్, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, బాల శేఖర్, గౌరవ అధ్యక్షుడు రామచందర్, నిర్వాణ కార్యదర్శి సంగీత, హారన్ శ్రీనివాస్, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# "కొత్త పెన్షన్ విధానం పై నిరసన"




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కొత్త పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని నినాదంతో ప్రభుత్వ గిరిరాజు కళాశాలలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం రోజు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో అధ్యాపకులు, కార్యాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ దండు స్వామి, లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, డాక్టర్ జయ ప్రసాద్, డాక్టర్ రంజిత, ముత్తెన్న, చంద్రశేఖర్, రమేష్ గౌడ్, పూర్ణ చందర్ రావు, సూపరిండెంట్ ఉదయ భాస్కర్, అధ్యాపకులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలను ప్రజలను ఆదుకుంటాం.






**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

మంజీరా ముంపుకు గురి అయిన గ్రామాల ప్రజలను ఆదుకుంటామని బోధన్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎం పి ఆర్ ట్రస్ట్ చైర్మన్ మెడ పాటి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మేడపాటి ప్రకాశ్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని గ్రామస్తులకు నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు. బోధన్ నియోజకవర్గంలోని వరద ముంపు గ్రామాలైన హుంస, మంధర్నా, కాజాపూర్,హాంగర్గ లను పరిశీలించారు. బాధితులకు అండగా ఉంటామని అన్నారు. బోధన్ మండలంలోని హంగార్గ, సాలుర మండలంలోని మందర్న, ఖాజాపూర్,హుంస, రెంజల్ మండలంలోని తాడ్ బిలోలి, కందకుర్తి, నీలా, నవీపేట్ మండలం లోని అల్జపూర్, యంచా, మిట్టపూర్ గ్రామాల్లో 1000 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి వెంట వివిధ మండలాల అధ్యక్షులు గంగాధర్, ఇంద్రకరణ్, సిర్ప సుదర్శన్, సరిన్, యోగేష్, జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్,జిల్లా కార్యదర్శి రాధా, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి శ్రీధర్,ఐటీ ఇంచార్జి పిల్లి శ్రీకాంత్ ,జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గణ నాధుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన రోజాదేవి రంగారావు...

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని కమల ప్రసన్న నగర్, వెల్ఫేర్ అసోషియేషన్ రిక్షాపుల్లర్స్ కాలనీ రోడ్ నంబర్ 29 ల లో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల దగ్గర స్థానికులతో కలసి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమములొ పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...

# 'చలో హైదరాబాద్'కు వెళ్తున్న ఆశావర్కర్ల అరెస్టు..

**ప్రభుత్వంపై మండిపడ్డ ఆశాలు...**




**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని నిరసిస్తూ 'చలో హైదరాబాద్'కు బయలుదేరిన ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఎడపల్లి పోలీసులు సోమవారం ఉదయం మండల ఆశావర్కర్లను అదుపులోకి తీసుకున్నారు.ఈ అరెస్టును ఆశా వర్కర్ల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాజమణి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రాజమణి మాట్లాడుతూ... తమ సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల వేతనాన్ని రూ. 9,000 నుంచి రూ. 18,000కు పెంచుతామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. దాంతో పాటు, ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పిస్తామని కూడా చెప్పిందని, కానీ ఇప్పటి వరకు ఆ హామీలను నెరవేర్చలేదని ఆమె ఆరోపించారు.ప్రభుత్వం తమ వాగ్దానాలను నిలబెట్టుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న వారిని అదుపులోకి తీసుకోవడం విడ్డూరమని రాజమణి పేర్కొన్నారు. ఇకనైనా 24 గంటలు ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ అరెస్టులను నిరసిస్తూ ఆశా వర్కర్లు ఆందోళన కొనసాగించారు.

# హిందు సేన యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ ఆహ్వానం మేరకు గణనాధుని దర్శించుకున్న...

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డ గ్రహీత రవి..**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ముస్కీపేట్ లో హిందు సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా "హిందు సేన" యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న... బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరడం జరిగింది...అలాగే తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగింది..ఈ కార్యక్రమంలో హిందు సేన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, అమీర్, జగదీష్, సాయి, సతీష్ , కమిటీ సభ్యులు కలిసి శాలవతో సత్కరించి ఆహ్వానం పలికారు...ఈ కార్యక్రమంలో అనిల్ సుదర్శన్, జగన్, కిరణ్, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 02-09-2025


# "నష్టం వివరాలను పక్కాగా సేకరించాలి"

**వరద ప్రభావిత ప్రాంతాల సందర్శనలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, కలెక్టర్**

**నీట మునిగిన పంటలు, కొట్టుకుపోయిన రోడ్ల పరిశీలన**

**అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత రైతులకు వెల్లడి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి
జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన బోధన్ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. గోదావరి ఉద్ధృతి వల్ల నవీపేట్ మండలం యంచ, అల్జాపూర్, మిట్టాపూర్, కోస్లీ తదితర ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రవాహం దాటికి కొట్టుకుపోయిన పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, ధ్వంసమైన ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటిని పరిశీలించారు. వరద నీటిలో మునిగి ఇసుక మేటలు వేసిన వరి, మొక్కజొన్న, సోయా, పసుపు పంటలను పరిశీలించారు. కోస్లీ పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది వరద ప్రవాహాన్ని గమనించారు. వరదల వల్ల వాటిల్లిన నష్టం గురించి, ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి బాధిత రైతులు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే, కలెక్టర్లకు పరిస్థితి తీవ్రతను వివరిస్తూ ఆవేదన వెలిబుచ్చారు. రైతులు, ప్రజలు ధైర్యంగా ఉండాలి.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బాధిత రైతులు, ప్రజలకు ధైర్యంగా ఉండాలని సూచించారు. వరదల వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. వాతావరణ మార్పుల ప్రభావంతో అతి భారీ వర్షాలు కురిసిన కారణంగా శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తి గోదావరి పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అన్నారు. నాలుగు రోజులుగా వరి పైరు, ఇతర పంటలు నీట మునిగి ఉండడం వల్ల చేతికందే పరిస్థితి లేకుండాపోయిందని అన్నారు. సమగ్ర వివరాలతో కూడిన పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని, బాధితులకు పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. కాగా, వరదల వల్ల వాటిల్లిన పంట నష్టం వివరాలను ఒక్క ఎకరం కూడా తప్పిపోకుండా పక్కాగా సేకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేసి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, ప్రజలకు అండగా నిలవాలని హితవు పలికారు. కాగా, వరద తాకిడికి గురైన పంటల విషయంలో వ్యవసాయ అధికారులు అందించే సూచనలను పాటిస్తూ, పంటలను కాపాడుకునే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# పలు గణేష్ మండపాలు సందర్శించి పూజలు

**టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి
టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ సోమవారం నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ మండపాలు వద్దకు వెళ్ళి దర్శనం చేసుకున్నారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఇంద్రానగర్ రాజు కాలనీ కూకట్ పల్లి ప్రాంతాల్లోని కొండపల్లి వద్ద వినాయకుడికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. నిర్వాహకులను రమేష్ అభినందించారు.స్వామివారి దళిత భక్తులందరూ సంతోషాలతో ఉండాలని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయరాదనే నిబంధనను ఎత్తివేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. సోమవారం శాసన మండలిలో మాట్లాడిన ఆయన ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేస్తే ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీసీలు, ఎస్సీలు, ఎస్టీల్లోని మరింత మందికి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు. బీసీల అంశంపై సభలో చర్చ జరుగుతుంటే బీఆర్ఎస్ అడ్డుతగలడం సరికాదన్నారు. 70 ఏళ్లుగా బీసీలకు అన్యాయం జరుగుతోందని, ఈ సభ కనీసం తమ బాధ వినాలన్నారు.

# ఘనంగా బీజేపీ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన రాజేశ్వర్ రావు..**



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి
బీజేపీ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు చేదుర్పల్లి శ్రీనివాస్ గౌడ్,పుట్టినరోజు సందర్భంగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, అనంతరం రాజేశ్వరరావు,శ్రీనివాస్ గౌడ్ కి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దానబోయిన నర్సింగ్ రావు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి , డివిజన్ నాయకులు శంకర్ రెడ్డి,సంతోష్ గుప్తా ఫణీంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు..

# భారీ ర్యాలీలతో గణేష్ నిమజ్జనం...

**నాగులవంచ బస్టాండ్ వద్ద ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు.**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
మండలంలో వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జనం భారీ ర్యాలీలతో నడుస్తుంది. మండలంలో గణేష్ నిమజ్జనం భారీగా భక్తులతో ర్యాలీలు నిర్వహించుచున్నారు. నాగులవంచ బస్టాండ్ వద్ద జరిగిన గణేష్ లడ్డూ వేలం పాటను గ్రామానికి చెందిన ఎస్కె సైదులు దక్కించుకున్నారు .పూలదండలను పెద్దమ్మ తల్లి వీరబాబు దక్కించుకున్నారు.నిమజ్జన కార్యక్రమంలో హిందువులతోపాటు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మతసామరస్యానికి ప్రత్యేకతగా నిలిచినారు .నాగులవంచ బస్టాండ్ వద్దపెద్ద ఎత్తున బాణసంచా పేల్చుతూ నాగులవంచ పురవీధుల్లో ఊరేగించుతూ గణేష్ నిమజ్జనం చేసినారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ ,జొన్నలగడ్డ మల్లేశ్వరి, తోట సత్యం, జల్ల వేలాద్రి, కందిమల్ల నాగేశ్వరరావు, నన్నక అప్పారావు ,ముప్పిడి వెంకటేశ్వర్లు,నిర్వాహకులుఅయినాల గోవిందరావు, బెంగళూరు బేకరీఎస్ ఏ రక్షిత్, మంద నిక్లేష్,ఎర బోయిన సతీష్ ,ఎస్ కే నాగుల మేర, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,జొన్నలగడ్డ సాయి,కంచర్ల పూర్ణచంద్రరావు,బిళ్ళ కంటి గోపి, దుగ్యాల బసవయ్య , బిళ్ళ కంటి వంశీ, వినోద్ , కామిశెట్టి కోటి ,కాసాని బాల కుమార్,ఆళ్ల గోపి ,అన్నవరపు వెంకటేష్,మేకల నవీన్ ఎస్కె అన్వర్ ,గంధం వంశీ,పేర బోయిన మహేష్, వడ్డెబోయిన వీరబాబు, కందిమల్ల మహేష్, రాజస్థాన్ జోగయ్య,మంద జగన్,ఎస్ కే చిన్న మేర, ఎస్.కె అమీదు, ఎస్కె హాకీ,షేక్ ఉద్దండు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# రాగం దేవేందర్ యాదవ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

టైమ్స్ ఆఫ్ వార్త – పటాన్చెరు



బిఆర్ఎస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల దేవేందర్ యాదవ్ తండ్రి రాగం కొమర్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకులతో కలిసి సోమవారం దేవేందర్ యాదవ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే జిఎంఆర్.. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ నరసింహ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోలాటం మాస్టర్ మహీంద్ర ను సత్కరించిన లయన్స్ క్లబ్ మహిళలు...

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి
కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి కాలనీ సిక్స్త్ ఫేస్ పీవీ నరసింహారావు పార్కు ప్రాంగణం లో ఏర్పాటు చేసిన, కార్యక్రమం లో కోలాటం మాస్టర్ మహీంద్ర ను, కోలాటం నేర్చుకున్న మహిళలు,పీవీనరసింహారావు పార్కు కమిటీ వారు మాస్టర్ మహీంద్ర ను వినాయక చవితి ఉత్సవాల లో భాగంగా శాలువా తో సత్కరించి, సన్మానించారు .అనంతరం వీరందరినీ వినాయకుని విగ్రహాలు ఇచ్చి సన్మానించారు .ఈ కార్యక్రమం లో పాల్గొన్న లయన్స్ క్లబ్ మహిళా మండలి సభ్యులు రేఖ , సుభాసిని, కృష్ణవేణి, శివలీల, ఇంద్రాణి, వైజయంతి, శ్రీ లక్ష్మీ, అరుణ , లాస్య , లక్ష్మీ, మంగారని, నాగ శైలజ , ప్రతిభ , స్వాతి, వల్లి తదితరులు పాల్గొన్నారు...



# అసెంబ్లీలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల ఆమోదం...

**ఇది బీసీల విజయం.. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి
దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జర్నలిస్టు హరికృష్ణ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా పార్టీలకు అతీతంగా 42% శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆర్డినెన్స్ శాసనసభలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. అలాగే కేంద్రంలో బిల్లు ఆమోదించే వరకు ఏ పార్టీలు కూడా రాజకీయాలు చేయొద్దని బీసీలకు మద్దతుగా అన్ని పార్టీలు నిలవాలన్నారు. 42% బీసీ బిల్లుకు ఆమోదం తెలిపినటువంటి టిఆర్ఎస్ పార్టీకి, బిజెపి పార్టీకి, సిపిఐ పార్టీకి, ఎంఐఎం పార్టీ అందరికీ బీసీల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ అన్నారు...

# అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను, రైతులను ఆదుకోవాలి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
చింతకాని మండలం నేరడ గ్రామంలో పంట పొలాలు వరద పడి నష్టపోయిన రైతులును కలిసి ఈ రోజు పంట పొలాలను పరిశీలించారు. సిపిఐ పార్టీ బృందం వారు మాట్లాడుతూ పంట చేతికొచ్చే పంటలు వర్షాలతోటి దెబ్బతిని పోయారని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని రైతులను ఆదుకోవాలని, పెసర పంట మునిగిన రైతుకు ఎకరానికి ఇరవై వేలు మొక్కజొన్న వరి రైతులకు ఎకరానికి ముప్పై వేలు పత్తి రైతులుకు ఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి అన్నారు. గ్రామాలలో వర్షాల వలన అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లించాలి ప్రభుత్వం వెంటనే అధికారుల బృందలను గ్రామాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,మండల నాయకులు గోగుల ఆది ,మట్టా రవి ,గ్రామ నాయకులు కోటయ్య, గురుమూర్తి గురవయ్య, శంకరరావు, నాగుల్ మీర్, మస్తాన్, రసూల్ ,సాయి, తిరుపతిరావు పాల్గొన్నారు.

# గణనాథుని సన్నిధిలో లడ్డూ వేలం పాట..

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



కేసీఆర్ నగర్ లోని 93 బ్లాక్ వినాయకుడి లడ్డూ వేలం పాటలో, లడ్డూ ను ఒక లక్ష ఒక్క రూపాయికి, బ్లాక్ ప్రెసిడెంట్ ఎల్లకొండ జయకుమార్ గుప్త దక్కించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 93..బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో గణనాథుని లడ్డూ ను ఒక లక్ష ఒక్క రూపాయికి జయకుమార్ గుప్తా పాడుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం జయకుమార్ గుప్తా మాట్లాడుతూ విగ్నేశ్వరునికి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని, గణనాథిని ఆశీర్వాదంతో లడ్డును దక్కించుకివడం తన అదృష్టమన్నారు. బ్లాక్ లోని ఇంటి యజమానులందరు తమ పూర్తి సహకారాలను అందిస్తున్నారని, వారి సహకారంతో 93..బ్లాక్ ను మరింత అభివృద్ధి చేస్తానని జయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, 93 బ్లాక్ ఇంటి యజమానులు పాల్గొన్నారు...

# అరిటాకుల రమేష్ బాబుని పరామర్శించిన జనసేన పార్టీ నాయకులు: ప్రేమ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి
జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ్ కుమార్ ఏఐ జీ హాస్పిటల్స్ లో అడ్మిట్ అయిన కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు అరిటాకుల రమేష్ బాబుని పరామర్శించారు. అరిటాకుల రమేష్ బాబుకి గుండెకి స్టంట్ వేయడం జరిగింది, ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడుతోందని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంలో ప్రేమ్ కుమార్ అతని ఆరోగ్యం గురించి వైద్యుల నుండి సమాచారం తీసుకొని, రమేష్ బాబు కి త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# గణనాథుని కృప ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలి

**కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**



**వర్ధన్నపేట,సెప్టెంబర్01,టైమ్స్ ఆఫ్ వార్త:** గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని వేడుకున్నట్లు కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఫిరంగి గడ్డ వద్ద సహారా యూత్ అసోసియేషన్ సభ్యులు, ఫిరంగి గడ్డ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్టించిన గణేష్ మండపాల వద్ద వేద పండితులు కలకోట గోపాలచారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద వేద పండితులు దేవేంద్ర చారి ఆధ్వర్యంలో నిర్వహించిన విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులపై, ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ముగిసేవరకు అంగరంగ వైభవంగా, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ద్రోపతి శ్రీనివాస్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, గణపతి ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు పూజారి రఘు, ఎల్లగౌడ్, జూలూరి రవి, రమేష్, పూజారి రమేష్, నరేష్, సురేష్, గాండ్ల కుమార్, గుండె రవి, నక్క రాజు, చిదిరాల ఎల్లగౌడ్, పూజారి శ్రీనివాస్, జూలూరి శ్యామ్, పొన్నం వేణు, పూజారి సోమయ్య, బక్కతట్ల రాజు యాదవ్, శ్రీనివాస్, నిమ్మాని సోమేశ్వర రావు, తుమ్మల విజయ్, రమేష్, రామకృష్ణ, సాయి, పల్లె శ్రీను, మల్లెపాక అనిల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# "తెలంగాణ ప్రతీక ఖైరతాబాద్ గణేష్"

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

హైదరాబాద్ లోని ఖైరతాబాద్ వినాయకుడిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సహచర ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పల్వాయి హరీష్, రామారావు పాటిల్ తో కలిసి దర్శించుకోని ప్రతేక పూజ హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు తెలంగాణ హిందూ ధర్మ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ఖైరతాబాద్ గణేష్ ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంలో అత్యంత ఎత్తయిన ఉత్సవ విగ్రహంగా పేరు పొందిన ఖైరతాబాద్ గణేష్ కు, లడ్డుకు ఒక ప్రతేక స్థానం ఉందన్నారు. ఆ గణేశుని ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఖైరతాబాద్ గణేష్ దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే ధన్పాల్ ను, సహచర ఎమ్మెల్యేలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు..

**ఆరో రోజు అన్నదాన కార్యక్రమాలు...**



**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు,కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని వీరభద్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈఅన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఎమ్మార్వో దత్తాత్రి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. జాన్కంపేట్ గ్రామంలోని జండాగల్లీ, చాకలి హనుమాన్ గణేష్ మండపంల వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా గణేష్ మండపాల వద్ద అన్నదానం, కుంకుమ పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ వేడుకలు స్థానికుల్లో భక్తిభావాన్ని పెంపొందించాయి.

# జిల్లాస్థాయి కళోత్సవ్ ప్రథమ స్థానం సాధించిన కట్రాల విద్యార్థులు

**టుడే విజువల్ ఆర్ట్స్ లో సనా గ్రూప్ ప్రథమ స్థానం**



**వర్ధన్నపేట,సెప్టెంబర్01,టైమ్స్ ఆఫ్ వార్త:** జే.ఎస్.ఏం. పాఠశాల వరంగల్ లో సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి కళోత్సవ్ -2025 పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ కట్రాల విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని, అతున్నత నైపున్యాన్ని ప్రదర్శించి, జిల్లాస్థాయిలో మైమ్ విభాగంలో ఎస్కే సన, త్రీడీ విజువల్ ఆర్ట్స్ విభాగంలో ఎస్కే సమీరా, ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ డోర్ లో ఎం.డి. ఫ్రెండ్ ద్వితీయ స్థానం పొందారు. వీరికి గైడ్ గా టీచర్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ.మాధవి వ్యవహరించారు. జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా గెలచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను విద్యార్థులు అందుకున్నారు. గెలిచిన విదార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. అనంతరం విజేతలుగా బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామునూరు శ్రీధర్, ఉపాధాయినీ, ఉ పాధ్యాయులు అభినందించారు.

# లయన్స్ ఆధ్వర్యంలో పోషకాహార దినోత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ కంటేశ్వర్ లోని గుర్బాబాది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పోషకాహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, ఎనర్జీ డ్రింక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్కిటెక్ట్, లయన్స్ క్లబ్ డైరెక్టర్ కె. వెంకటేష్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా బడికి రావాలని సూచించారు. ఆరోగ్యం కోసం పోషకాహారం తీసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేద విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి, పూర్వాధ్యక్షుడు చింతల గంగాదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్నస్వామి, ఉపాద్యాయురాలు శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలి

**ఆదేశించిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ కలెక్టరేట్**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే తన అనుమతి తీసుకుని తమ కింది స్థాయి అధికారిని ప్రజావాణికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు. సోమవారం ఐ.డీ.ఓ.సీలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి 74 వినతులు అందగా వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు గైర్హాజరు కాకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, మెప్మా పీ.డీ రాజేందర్, ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పై అప్రమత్తంగా ఉండాలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అవాంఛ నియా సంఘటనలు జరుగ కుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఏసీపీ శ్రీనివాస్ కు సూచించారు. నిమజ్జనం నిర్వహించే పసుపు వాగు,జూనియర్ కళాశాల,శక్కర్ నగర్ లో గల వినాయకుల భావుల వద్ద ఏర్పాట్లు పై మున్సిపల్ శాఖ అధికారులుతో చర్చించారు. నిమజ్జనం సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగ కుండా చూడాలన్నారు. నిమజ్జనం రోజున మద్యం,కల్లు విక్రయించే దుకాణాలను మూసివేయాలన్నారు. నిమజ్జనం ప్రాంతం వద్ద గజ ఈతగాళ్ళను, ఏర్పాటు చేయాలన్నారు. లైఫ్ జాకెట్ లు,ఏయిర్ ట్యూబ్ లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విఠ్ఠల్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ డి.ఈ, యోగేష్,ఎక్సైజ్ సీఐ భాస్కర్,ట్రాన్స్ కో ఏఈ నాయిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్**

మాక్లూర్ మండల ఒడ్డడ్ పల్లి గ్రామచెరువు కట్టపై ఉన్న ఈతచెట్టుకు కల్లు గీయటానికి వెల్లి,



ప్రమాదవశాత్తు కాలు జారిపడి గీతకార్మికుడు మృతి చెందాడని మాక్లూర్ ఎస్. ఐ రాజశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు. నిజామాబాద్ గౌడ్స్ కాలనికి చెందిన గుడికందుల యాదగౌడ్, ప్రతిరోజూ మాదిరిగానే ఆదివారం ఉదయం 7 -00 గంటలకు ఒడ్డడ్ పల్లి ఒడ్డెటమ్మ దేవి ఆలయం సమీపంలో గల చెరువు కట్టపై ఈతచెట్లకు కల్లు గియటానికి వెళ్ళాడు. సాయంత్ర ఐనా ఇంటికి తిరిగిరాకపోవడంతో ,అతని కుమారుడు ప్రశాంత్ , స్నేహితులతోకలిసి ఒడ్డెటమ్మా దగ్గర గల చెరువుకట్టపై వెతుకు చుండగా, ఈత చెట్టుక్రింద మృతిచెంది ఉన్నాడని, కల్లుగీసే సమయంలో ఈత చెట్టుపై నుండి కాలుజారిపడడంతో, తలకు, చేతులకు,బలమైన గాయాలై మృతి చెందాడని, ఈ విషయమై మృతుని కుమారుడు ప్రశాంత్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని. మాక్లూర్ ఎస్ ఐ తెలిపారు.

# డ్రైనేజీ లేక నీటితో నిండిన నివాసం

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండల పరిధిలోని జగన్నాథపురం నుండి నామవరం అడ్డ రోడ్ వరకు నూతన రోడ్ ని నిర్మించారు. గత పది రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడం తో వరద నీటి సమస్య ఎక్కువ అయింది. ఈ ప్రధాన రహదారి వెంట సరైన డ్రైనేజ్ లేకపోవడం వలన జగన్నాథపురం గ్రామంలో బండి వెంకట్ రావు నివాసం పూర్తిగా నీటి తో నిండి పోయింది. వర్షపు నీరు ఎటు వెళ్ళలేని పరిస్థితి నెలకొండం తో చేసిది ఏమీ లేక బండి వెంకట్రావు ట్రాక్టర్ కు మోటారు ని అమర్చి ఇంటిలో నుండి నీటి ని బయటకు పంపే ప్రయత్నం చేశాడు.

# పెసర,పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**బీ ఆర్ స్ జిల్లా నాయకులు మంకెన రమేష్ డిమాండ్.**

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండల పరిధిలో గత పది రోజుల నుండి ఎడ తెరపీ లేకుండా కురుస్తున్న భారీవర్షాలకి మండల వ్యాప్తంగా ప్రధానంగా పెసర,పత్తి పంటలు నీట మునిగి పెద్ద మొత్తంలో రైతులు నష్ట పోయారు అని, వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెసర పంట కోత దశకు వచ్చిన నాటి నుండి అతి భారీ వర్షాల వలన పంట పైనే మొక్కలు వచ్చి పెద్ద మొత్తంలో పంట నష్టం జరిగింది అని,పత్తి పంట భారీ పెట్టుబడి పెట్టి సాగు చేస్తే భారీ వర్షాలకి పత్తి పంట నీట మునిగి,ఊటలు తీస్తూ పత్తి పంటకు నష్టం జరిగినట్లు మంకెన రమేష్ తెలిపారు. పెసర పంటని మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చెయ్యాలని,నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని పెసర కి 30,000/-రూ,పత్తి పంటకు 75,000/-రూ.ఎకరాకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
02-09-2025


# రైతులకు యూరియా కోసం తప్పని కష్టాలు

**పెద్ద మల్లారెడ్డిలో భారీ సంఖ్యలో నిల్చున్న రైతులు**

**ఒకరికి ఒక బస్తా, యూరియా సరిపోక**

**వెనుదిరిగిన రైతన్నలు..**





**టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్**

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డిగ్రామంలో సొసైటీకి యూరియా కోసం రైతులు బారులు తీరారు క్యూ లైన్ లో చెప్పులు, రాళ్లు, బుక్కులు ,పెట్టి ఉదయం నుండి క్యూ లైన్ లో నిలుచున్నారు. వచ్చిన జనాల్ని కట్టడి చేయలేక పోలీసు బందోబస్తు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది పోలీసు బందోబస్తు మధ్య రైతులకు యూరియాను సరఫరా చేయడం జరిగింది. ఇట్టి విషయంలో ,టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్, సొసైటీ ఈవోనువివరణ కోరగా సొసైటీ ఈవో మొదటగా ఒక్కో రైతుకు ఒక్కో బస్తా చొప్పున అందరికీ అందిస్తానని. చెప్పి చివరాఖరికి కొంతమందికి రైతులకుఇచ్చి వారి కుటుంబం లోనే పిల్లలు, పెద్దవాళ్లు ఇచ్చి వారు డబుల్ డబుల్ తీసుకు పోవడం జరిగింది. సక్రమంగా ఇస్తామన్న సిఈఓ, ఇలా చేయడం వెనుక మత్తులబు ఏమిటి, సీఈఓ, పైన అధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకోగలరని గ్రామస్తులు కోరుతున్నారు.కొంతమంది రైతులకు ఒక్క బస్తా కూడా దొరకకుండా వెనితిరి గారు . దురుసుగా మాట్లాడుతూ ఎవరికి కంప్లైంట్ చేసుకుంటావో చేసుకో అని సమాధానం చెప్పారు.కలెక్టర్ కంప్లైంట్ చేసుకోండి అని చెప్పడం జరిగింది. కొంతమంది రైతులు సరిపడా యూరియా దొరక్క ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న యూరియా దొరక్క పోవడంతో నిరాశతో వెనుతిరిగారు .

## ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

**ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన మేడిపల్లి నక్కర్త గ్రామస్తులు....**



**ఇబ్రహీంపట్నం టైమ్స్ ఆఫ్ వార్త సెప్టెంబర్ 01**

రంగారెడ్డి జిల్లా ప్రజాపాలనలో భాగంగా రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి మేడిపల్లి నక్కర్త పాఠశాల నుండి ఉపాధ్యాయుల డిప్యూటేషన్ పై పోయిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ను రద్దు చేసి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని, విద్యా సంవత్సరం మధ్యలో బదిలీపై వెళ్లితే విద్యార్థుల చదువుకు ఇబ్బందులు ఏర్పడుతవని పాఠశాలలో జరిగిన పునర్నిర్మాణ పనులను, అమెజాన్ కంపెనీ చేసిన అభివృద్ధి పనులు పూర్వ విద్యార్థులు చేసిన అభివృద్ధి కలెక్టర్ కు చెప్పడం జరిగింది . దీని పై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, పొద్దుటూరి రవీందర్ గుప్తా, వడ్డెమోని నరేష్, బన్నె శ్రీశైలం,జాల నాగరాజ్, ముంత శ్రీను, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు..

## ఆదిలాబాద్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

**బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మక విజయం**

**తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్**

తెలంగాణ 6 వ అసెంబ్లీ సమావేశాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మక విజయం అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ శ్రేణులు బోరంచు శ్రీకాంత్ రెడ్డి అద్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుల చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టపాసులు పేల్చి, మిఠా యిలు పంచుకుని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉన్నా కేసీఆర్ బీసీలను అనగదొక్కారని కేసీఆర్ చేసిన బిసి బిల్లు బిసిలకు మరణ శాసనం అయ్యిందని ఆరోపించారు. బిసి కులఘనన చేసి పకడ్బందీగా గా బిసి బిల్లు తెచ్చి బిసిలకు రాజకీయ సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ల ఆశయాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా ఉండాలన్న లక్ష్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి ఈ విషయా న్ని విస్తృతంగా తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణాంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మునిగేల నర్సింగ్, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ టౌన్ అధ్యక్షులు ఎమ్ డి వసీం,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ రహీమ్ ఖాన్, సీనియర్ నాయకులు తడిసెన వెంకట్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, బండి దేవి దాస్ చారి, ఎస్ కె రాజ్ మహమ్మద్, కోరాటి ప్రభాకర్, మర్సకోళ్ల గౌతమ్, రేండ్ల రాజన్న, పోచారాం , ఎండి అప్సర్, సమీ ఉల్లా ఖాన్, ఎస్ కె అలీమ్, ,ఎస్ కె ఫయిమ్, ఎస్ కె అజీజ్, ఎమ్ఏ హర్షత్, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్ల దాసు కుటుంబానికి ఆర్థిక సహాయం

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం చినమండవ గ్రామంలో గుండ్ల దాసు గత వారం క్రితం మరణించటం జరిగింది.ఆ కుటుంబానికీ అండగా సిపిఐపార్టీ సీనియర్ జిల్లా నాయకులు పర్చ రామచంద్ర రావు రూ.5000లు ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి తుపాకుల లక్ష్మి నారాయణ,గ్రామ సహాయ కార్యదర్శి గుండ్ల నాగరాజు, మండల మహిళ నాయకురాలు గుండ్ల బేబి రాణి, గుండ్ల రాంబాబు,గద్దల కిషోర్, గుండ్ల సుధాకర్( పాస్టర్), జొన్నలగడ్డ పుల్లారావు, గుండ్ల వెంకటేశ్వర్లు, గుండ్ల శ్రీను,రాచకొండ అంజ య్య, తుపాకుల సోమయ్య, దోకుపర్తి నాగ భూసి, పట్టా సుధాకర్ దారెల్లి పాల్గొన్నారు.



# జిల్లాలో మహిళల భద్రత ముఖ్యం

**ఆకతాయిల వేధింపుల పై ప్రత్యేక దృష్టి సారింపు**

**గణపతి నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పాత్ర**

**పోషిస్తున్న షీ టీం బృందాలు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా**

సెప్టెంబర్ 01ఆదిలాబాద్ జిల్లాలో మహిళల భద్రతకై రక్షణకై ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వర్తిస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో రాత్రి సమయాలలో ఆకతాయిలు అల్లరి చేస్తూ మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమయాలలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు, పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 27 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏప్రిల్ నెలలో షీ టీం బృందాల ద్వారా 3 ఎఫ్ఐఆర్ కేసులు, 18 ఈ పెట్టీ కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు. షీ టీం బృందాలు నెల రోజులలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 42 వైద్యశాలల్లో 135 సార్లు తనిఖీ చేయడం జరిగింది అన్నారు. పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ షీ టీం బృంద సభ్యులు చాకచక్యంగా ఉంటూ ఇతర జిల్లాల వారిని సైతం పట్టుకుంటూ తమకంటూ ప్రత్యేక స్థానాన్ని జిల్లాలో నెలకొల్పుతున్నారు అన్నారు.వివిధ ప్రదేశాలలో ఉండి మహిళలను వేధిస్తున్న వారిని ఆదిలాబాద్ కి రప్పించి కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రెడ్ హ్యాండెడ్గా ఒకరిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కౌన్సిలింగ్ ద్వారా ఒక కేసులో పరిష్కారం చూపబడింది అని తెలిపారు. ఆపత్కాల సమయంలో ఆదిలాబాద్ షి టీం బృందాల ను సంప్రదించాలంటే 87126



59953 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. ఆరు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ కలహాలను మహిళల పట్ల జరిగే కలహాలను పరిష్కరించడం జరిగిందని తెలియజేశారు. అవగాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, ప్రస్తుతం మహిళల పట్ల జరుగు సైబర్ నేరాల పై, సోషల్ మీడియాలలో జరుగు నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.

## వినాయక నిమజ్జనం సందర్బంగా జిల్లాలో పకడ్బందీగా ఏర్పట్లు

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా**



ఆదిలాబాద్ జిల్లా లో ఈ నెల 4, 6 తేదీలలో 9వ రోజు, 11వ రోజు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా సంబంధిత శాఖల ఆదికారు లు సమగ్ర సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్లు అదికరులను ఆదేశించారు.వినాయక నిమజ్జనంపై ఫీస్ కమిటి సభ్యులు, సంబధిత జిల్లా అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమంలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా, పూర్తి జాగ్రత్తలు, భద్రతా చర్యలు, చేపట్టలని సూచించారు. కార్యక్రమం పూర్తయ్యేంతవరకు మున్సిపల్, పంచాయితీ రాజ్, ఆర్బి ఎక్సైజ్, విద్యుత్ శాఖలు పకడ్బందిగా ఉండలన్నారు. సంబంధిత మరమ్మత్తు పనులు, రహదారులపై గుంతలు, మండపాల వద్ద ప్రత్యేక శ్రద్ధ, శుభ్రత, భద్రతా చర్యలపై కంట్రోల్.ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు.ఎక్సైజ్ శాఖ 9 వ, 11వ రోజులలో బెల్ట్ షాపులు పూర్తిగా మూసివేయాలనిఎక్కడా కూడా బెల్ట్ షాపులు తెరవకుండా, ఎక్సైజ్ అధికారులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రత్యేకించి జిల్లా ప్రజలు, అధికారులకుసహకరించాలని కోరారు.వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా గజ ఈతగాళ్ల ను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి తొలిగించలని అధికారులను ఆదేశించారు.చెరువులు, పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా గణేష్ ఉత్సవాలు విజయవంతం చేయాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో, డీఎస్పీ జీవన్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సలోని, అర్ డి వో స్రవంతి, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా**

జిల్లా ప్రజాలు వివిధ సమాస్యల గురించి ప్రజావాణిలో సమర్పించినా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.సోమవారం నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదికారులకు సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహొత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు తిసుకోవలని అధేశించారు .ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బూటులో పాము కాటు..టెకీ మృతి

ఐటి నగరం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు ప్రకాశ్ పాము కాటుతో మృతి చెందాడు. విచిత్రం విషాదం ఏమిటంటే ఆయన వేసుకునే బూట్లలో ఒక దాంట్లో తిష్టవేసుకుని ఉన్న తాచుపాము ఆయన పాదం పడగానే కాటేసింది. శనివారం జరిగిన ఈ ఘటన తరువాత ప్రకాశ్ చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడని సోమవారం ఆయన సన్నిహితులు తెలిపారు. మంజు ప్రకాశ్ అనే ఈ 41 ఏండ్ల వ్యక్తి టిసిఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. రంగనాథ లే ఔట్‌లో నివసిస్తున్నాడు. గతంలో జరిగిన ఓ ప్రమాదంలో ఆయనకు కాళ్లలో స్పర్శ తెలియకుండా పోయింది. దీనితో బూట్లలో ఉన్న సర్పాన్ని గుర్తించలేకపోయినా ఆయన కాటుకు గురయ్యి మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఆయన బంధువులకు సమాచారం అందించారు. బాధాకరం ఏమిటంటే కాలుకు పాము కాటేసిన తరువాత కూడా ఆయనకు స్పర్శ లేకపోవడంతో గుర్తించలేకపోయ్యాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 02-09-2025



# ఆఫ్ఘన్ లో భారీ భూకంపం

%కాబూల్: ఆఫ్ఘనిస్తాన్ భారీ భూకంపంతో చిగురుటాకులా గడగడలాడింది. తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో తీవ్ర భూకంపంకారణంగా 800 మందికి పైగా మరణించారు. 2,500 మంది గాయపడ్డారు. పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఎందరో జాడ తెలియకుండాపోయింది. శిథిలల నుంచి జనం పరుగులు పెట్టారు. ఆదివారం రాత్రి సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.0గా నమోదయింది. భూకంపం ముఖ్యంగా నంగాహార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి దగ్గరలోని కునార్ ప్రావిన్స్‌లోని పట్టణాలను దెబ్బతీసింది. భారీ నష్టం సంభవించింది. ఆదివారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో సంభవించిన భూకంపం నంగర్ హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్యదిశలో 27 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని అమెరికా జియోలాజికల్ సర్వే సంస్థ తెలిపింది. 8 కిలామీటర్ల లోతులో భూకంపం మొదట సంభవించింది. తర్వాత కూడా పలు సార్లు ప్రకంపనలు జరిగాయి. కూలిపోయిన భవనాల నుంచి గాయపడిన వారిని రక్షించి, హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రులకు చేర్చారు. భూకంపంలో 800 మందికి పైగా మరణించారని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ సోమవారం విలేకరులకు తెలిపారు. 2,500 మందికి పైగా గాయపడ్డారు కునార్ ప్రావిన్స్ లోనే ఎక్కువ ప్రాణనష్టం జరిగిందన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని భవనాలు సాధారణంగా తక్కువ ఎత్తులో కాంక్రీటు, ఇటుకలతో నిర్మించిన భవనాలు, గ్రామాల్లో మట్టి, కలపతో నిర్మించిన ఇళ్లు ఎక్కువ. కునార్ లోని నూర్గల్ జిల్లాలో ఒక గ్రామం పూర్తిగా సర్వ నాశనం అయిందని ఓ వ్యక్తి తెలిపారు. పిల్లలు, పెద్దలు అంతా శిథిలాలలో చిక్కుకు పోయారని తెలిపారు.

కూలిన ఇళ్లు..సహాయం కోసం జనం కేకలు





తూర్పు ఆఫ్ఘనిస్తాన్ లో పర్వత శ్రేణుల్లో ఉన్న గ్రామాలు అక్కడక్కడ ఉన్నాయి. భూకంపంతో కమ్యునికేష్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. తమ కళ్ల ముందే ఇళ్లు కూలిపోవడంతో ఇళ్లలో నిద్రపోతున్న పిల్లలు చనిపోయారని, శిథిలాలకింద చిక్కుకు పోయిన జనం భయంతో కేకలు పెట్టారని బయటపడిన ఓ వ్యక్తి తెలిపారు. పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలు మొదలయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారందరినీ రక్షించేందుకు కృషి చేస్తున్నారు. కునార్, సంగర్హార్, రాజధాని కాబూల్ నుంచి వైద్య బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని అత్యవసర చికిత్సలు అందిస్తున్నాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. 2023 అక్టోబర్ 7న ఆఫ్ఘనిస్తాన్ లో 6.3 తీవ్రతతో సంభవించిన భూకంపంలో కనీసం 4,000 మంది చనిపోయినట్లు తాలిబన్ ప్రభుత్వం అంచనా వేసింది.

## లారీని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు: నలుగురు మృతి





తెల్లారితే ఇంటికి చేరుకుంటామన్న వారి కలలు కళ్లలుగానే మిగిలిపోయాయి. రోడ్డు ప్రమాదంలో వారి బతుకులు తెల్లారిపోయాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా, అడ్డాకుల మండలం, కాటారం స్టేజి వద్ద సోమవారం తెల్లవారుజామున 44 నెంబర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుది. ముందు వెళ్తున్న లారీని ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుంచి కడప జిల్లా, ప్రొద్దుటూరుకు ప్రయాణికులను తీసుకెళ్తున్న సివిఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు అడ్డాకుల మండలం, జా తీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని వెనుక నుండి బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో బస్సు క్లీనర్ హసన్ (35), రాయలసీమ, నంద్యాలకు చెందిన ఆస్రాన్ ఉన్నీసా (70), ప్రొద్దుటూరు మండలం, కమలాపురంనకు చెందిన యల్లమ్మ (40)తో పాటు మరో మహిళ మృతి చెందింది. జాతీయ రహదారిపై ఈ దుర్ఘటన జరగడంతో ట్రాఫిక్ స్థంభించింది. సమాచారం అందుకున్న జడ్చర్ల సిఐ కమలాకర్‌రావు, అడ్డాకుల ఎస్ఐ శ్రీనివాస్, భూత్పూర్ ఎస్ఐ చంద్రశేఖర్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని రోడ్డుకు అడ్డంగా పడిపోయిన ఆ రెండు భారీ వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మండల రేషన్ డీలర్ల సంఘం నూతన అధ్యక్షుడిగా మోర్ల అశోక్

### కార్యదర్శిగా భూక్యా వరలక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





మండల పరిధిలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లు సోమవారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మండల నూతన రేషన్ డీలర్ల సంఘం నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగినది. రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షునిగా బోనకల్ డీలర్ మోర్ల అశోక్ కుమార్ కార్యదర్శి గా బోనకల్-2 రేషన్ డీలర్ భూక్య వరలక్ష్మి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ను పలువురు అధికారులు, అన్ని గ్రామాల రేషన్ డీలర్లు అభినందించినారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాకు అప్పగించిన బాధ్యతను బాధ్యతయుతంగా నిర్వర్తిస్తానని, రేషన్ డీలర్ల సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి మహిళకు గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన తన్నీరు వెంకట్రావమ్మ(65) ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యి మంటలు వ్యాపించాయి . ఈ ప్రమాదంలో వెంకట్రావమ్మకు తీవ్ర గాయాలు అయ్యాయి. చుట్టుపక్కల ఉన్నవారు ఆమెను గ్యాస్ సిలిండర్ మంటల ప్రమాదం నుంచి బయటకు తీసుకువచ్చి మంటలను ఆర్పివేశారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరు కున్న 108 సిబ్బంది కోట భాను సహాన్, ఎంఎం చక్ర వర్తి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## ఆత్మ కమిటీ చైర్మెన్ కర్నాటి రామకోటేశ్వరరావు జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండల పరిధిలోనే రాయన్నపేట గ్రామానికి చెందిన మధిర ఆత్మ కమిటీ చైర్మన్, కర్నాటి రామకోటేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రామ కోటేశ్వరరావు కి టిపిసిసి సభ్యులు పడిపల్లి కిషోర్ కుమార్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ తోట జనప్రియ కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బద్రు నాయక్, శుభాకాంక్షలు తెలిపారు.

## గణేశ్ నిమజ్జనోత్సవంలో విషాదం

ఎక్కడికి వెళ్లినా తండ్రి వెంటే వెళ్లే బుడతడు నాన్నతో గణేష్ నిమజ్జనానికి వెళ్లి ప్రమాదవ శాత్తు ఆటో చెరువులో పడి తండ్రితో కలిసి కానరాని లోకాలకు వెళ్లిన దుర్ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కుత్బుల్లాపూర్ దుండిగల్ మండలం దుండిగల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ (34)సోని దంపతులు నివాసం ఉంటారు. స్థానిక శ్రీనివాస్ ఆటో నడుపుతు ఉంటాడు. వీరికి ముగ్గురు పిల్లలు. పెద్ద కుమారుడు వెస్లీ (07) ఒకటో తరగతి చదువుతున్నాడు. వెస్లీ తండ్రి శ్రీనివాస్‌తో ఎంతో ఆప్యాయంగా ఉంటాడు. ఆటోలో గణేష్ నిమజ్జనానికి కాలనీ వాసులతో వెళ్లిన తండ్రి కొడుకులు గణేష్ నిమ్మజ్జనం అవగానే దుండిగల్ చెరువు కట్టపై ఆటో మలుపుకోవడానికి వెళ్లిన క్రమంలో చీకట్లో ప్రమాదవశాత్తు చెరువులో వీరి ఆటో పడిపోయింది. ఈ విషయం ఎవరు గమనించకుండా అతనికి ఫోన్ చేశారు. ఫోన్ స్విచ్ ఆఫ్ రావటంతో చూసిచూసి నిమజ్జనం పూర్తి చేసుకుని కాలనీ



వాసులు ఇళ్లకు వెళ్లిపోయారు. కానీ శ్రీనివాస్, వెస్లీ మాత్రం కనిపించలేదు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ కావడంతో ఇంట్లో వారు ఆందోళన చెందారు. రాత్రంతా ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో చివరికి దుండిగల్ పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న పోలీసులు చెరువు వద్దకు చేరుకుని పరిశీలించగా, ఒక రాయి విరిగి చిందరవందరగా పడిఉండటాన్ని గుర్తించారు. చీకట్లో ఆటో చెరువులో జారిపోయిందన్న అనుమానంతో పోలీసులు గాలింపు చర్యలు మొదలుపెట్టారు. డిఆర్ఎఫ్ సిబ్బంది బృందం చెరువులో బోట్లు, పరికరాలతో సహాయంతో సోమవారం ఉదయం మూడు గంటల పాటు గాలించి చివరికి ఆటోను, తండ్రి కుమారుడి మృతదేహాలను వెలికితీశారు. ఆటో ముందు సీట్లో కూర్చొని అలాగే మృతి చెందిన తండ్రీకొడుకుల మృతదేహాలను చూసిన కుటుంబసభ్యులు స్థానికులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. బంధం చివరి క్షణాల్లో కూడ విడదీయలేదా అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నాన్న ఎక్కడికి వెళ్తే అక్కడికి రావడమే తనకిష్టం. అదే బంధం చివరికి నాన్నతో కలిసి మరణంలో కూడా అతడిని విడవకుండా చేసిందని తల్లి రోదనలు మిన్నంటాయి.

## సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

### పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు నిరసన

### పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగుగులోతు రామకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పెన్షన్ విద్రోహ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వ ర్యంలో సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టియస్ యుటియఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టి ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షన్ హక్కును కాలరాస్తునాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి కైనా సిపియస్ విధానం రద్దు చేసి ఓపియస్ విధానం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే 2003 డియస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపు చేయా లని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఓపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆ ర్టియు నాయకులు రత్నాకర్, టిపిటిఎఫ్ నాయకులు యాకోబ్ పాషా, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు, మండల కోశాధికారి జల్లా కోటయ్య, మండల కార్యదర్శులు పి .నరసింహారావు, కే నిర్మల, కే . సురేష్, సీనియర్ నాయకులు కె. లక్ష్మణరావు, కే. సురేష్, బానోత్ .రమేష్, ఎం. లవకుశ, శ్రీలక్ష్మి, పద్మావతి, విపుల,సుధా ప్రీతి, శ్రావణి, పావని, నాగశ్రీ, కేశవరావు, శ్రీనివాస్, పిఆర్టియు నాయకులు సీతారామ స్వామి,ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను పోలీసులు అక్రమ అరెస్టులు

### ఆశ మండల అధ్యక్షురాలు మేకల జయమ్మ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి( పోతరాజు వెంకన్న)

ఆశా వర్కర్లుతమ వేతనాన్ని 18 వేల రూపాయలు పెంచాలనికోరుతూ ,శాంతియుతంగా పోరాటం చేస్తున్న, ఆశా వర్కర్లను పోలీసులు అక్రమ అరెస్టులు, అమానుషమని ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు మేకల జయమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పోలీసులు, ఆశా వర్కర్లను అక్రమంగా ముందస్తు అరెస్టు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గడచిన కొన్ని సంవత్సరాలుగా ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల జీతం కావాలని ప్రభుత్వం పై, డిమాండ్ చేయగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా వేతనాన్ని పెంచుతామని, ఎన్నికల్లో గెలిచి, నేటి వరకు కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లకు డాక్టర్ల కంటే పనులు భారమైనప్పటికీ, కనీసం రోజుకు 500 రూపాయలు కూడా గిట్టకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు పెంచే విధంగా కృషి చేయాలని వారు కోరారు. శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ పోలీసులు ఉదయమే వచ్చి, అరెస్టు చేయడం బాధాకరమన్నారు.

## ఆర్ ఆర్ హెూమ్స్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం..



టైమ్స్ ఆఫ్ వార్త - పటన్ చెరు

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్.ఆర్. హోమ్స్ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణంగా నిలిచాయి. లడ్డు వేలం పాటలో గత సంవత్సరం సంతోష్ రెడ్డి దక్కించుకోగా ఈ సంవత్సరం శివ లక్ష పదివేల రూపాయలకు ఆ యొక్క స్వామివారి లడ్డుని కైవసం చేసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కమిటీ సభ్యులు, శ్రీకాంత్, వంశీ, నవీన్, ఆజాద్, సంతోష్ శ్రీనివాస్, పవన్, ప్రవీణ్, వెంకట చలపతి, మహిళలు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని ఐదు రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న వినాయకుడిని ఆదివారం నిమజ్జనం చేశారు.

## పత్తికి 50,000,పెసరకు 50,000, వరికి 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి

### వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సిపిఎం బృందం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ధిక వర్షాల వలన నష్టపోయిన రైతన్నలనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు .మండల పరిధిలోని నాగిలిగుండ గ్రామంలో గత పది రోజుల నుండి ఎడ తెరపీ లేకుండా కురుస్తున్న భారీవర్షాలకు ప్రధానంగా పెసర,పత్తి పంటలు నీట మునిగి పెద్ద మొత్తంలో రైతులు నష్ట పోయారని ఆయన తెలిపారు .వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతుల జాబితా ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు పెసర పంట కోత దశకు వచ్చిన నాటి నుండి అతి భారీ వర్షాల వలన పంట పైనే మొక్కలు వచ్చి పెద్ద మొత్తంలో పంట నష్టం జరిగిందని,పత్తి పంట భారీ పెట్టుబడి పెట్టి సాగు చేస్తే భారీ వర్షాలకి పత్తి పంట నీట మునిగి,ఊటలు తీస్తూ పత్తి పంటకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. పెసర పంటని మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చెయ్యాలని,నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని పెసర కి 50,000/-రూ,పత్తి పంటకు 50,000/-రూ.వరి కి 25000 /రు -ఎకరాకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పంటల పరిశీలించిన వారిలో సిపిఎం పార్టీ మదిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, అపార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము ,నాయకులు మడిపల్లి కిరణ్ బాబు, గడ్డం కోటేశ్వరావు ,కొప్పులు వీరయ్య, పులి మదిని రాము, జమ్ముల దామోదర్ రెడ్డి, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066